RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

Classified Ads English / Telugu
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 12 ‖ సంచిక : 88 ‖ గుంటూరు ‖ గురువారం, జూలై 31, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# జనాల్లోకి మంత్రులు



- 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది
- మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు
- రాజకీయ ప్రత్యర్థి వైసీపీకి గట్టి హెచ్చరికలే జారీ చేస్తున్నారు
- గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రుల కదలికలు మారాయి
- మారకపోతే మార్చేస్తాను అంటూ హెచ్చరికలే మంత్రులతో పని చేయిస్తున్నాయి అన్న టాక్ వినిపిస్తోంది.

**విజయవాడ**

ఏపీలోమంత్రులు ఒక రకమైన భయం కనిపిస్తోంది. వారిలో స్పష్టమైన మార్పు కనిపిస్తుండడం విశేషం. 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది. మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి వైసీపీకి గట్టి హెచ్చరికలే జారీ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రుల కదలికలు మారాయి. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారు. మారుమూల గ్రామాలకు సైతం వెళుతున్నారు. అయితే ఇదంతా సీఎం చంద్రబాబు హెచ్చరికల వల్లే సాధ్యమైందన్న టాక్ వినిపిస్తోంది. మారకపోతే మార్చేస్తాను అంటూ హెచ్చరికలే మంత్రులతో పని చేయిస్తున్నాయి అన్న టాక్ వినిపిస్తోంది. మంత్రుల దూకుడు చూస్తుంటే.. వారంతా సేఫ్ జోన్ లోకి వచ్చేందుకు ఆరాటపడుతున్నట్లు అర్థమవుతోంది.సోషల్ మీడియా వచ్చాక క్షణాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ పై తెగ ప్రచారం నడుస్తోంది. ఏకంగా ఎనిమిది మంది మంత్రులపై వేటు వేస్తారని టాక్ నడుస్తోంది. ఇలా తొలగింపు జాబితాలో ఉన్న మంత్రులు వీరేనంటూ నేరుగా ప్రకటిస్తున్నారు. దీంతో ఈ జాబితాలో ఉన్న మంత్రులు ఆందోళనకు గురవుతున్నారు. మంత్రి పదవి చేపట్టి ఏడాదికే పదవులు ఊడిపోతే.. తమ రాజకీయ జీవితానికే మాయని మచ్చగా మిగిలిపోతామని ఎక్కువమంది భయపడుతున్నారు. అందుకే కాలికి బలపం పట్టుకొని - మిగతా3లో

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారు
- ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదు
- రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయి

**అనంతపురం**

ఏపీలో మద్యం వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పు చేస్తే తప్పకుండా అరెస్టవుతారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదంటూ - మిగతా3లో



## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

- ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి
- "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం.
- ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



## జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

- ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.
- నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది.
- చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'..

- ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచే అమలు!
- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది.
- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది.

## ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం

పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం.. సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్
ముగిసిన చంద్రబాబు, లోకేష్ టూర్
ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు



**విజయవాడ**

సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు అయ్యారు. పెట్టుబడులతో రండి, అవకాశాలు అందుకోండని ఆయా కంపెనీల సీఈవోలకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ భేటీల సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా సీఎం వారికి వివరించారు. ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు.సింగపూర్, జులై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో - మిగతా3లో


## ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- లక్ష్మీనారాయణకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్
- గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని
- మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్డిలకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారు

**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పల్నాడు జిల్లాకు చెందిన పార్టీ నాయకుడు గుత్తా లక్ష్మీనారాయణ బుధవారం కలిశారు. సామాజిక వర్గం పేరిట ఆయన్ని టీడీపీ గుండాలు ఓవైపు.. మరోవైపు పోలీసులు సైతం వేధించగా.. భరించలేక ఆత్మహత్యాయత్నం చేశారు. అయితే అదృష్టవశాత్తూ ప్రాణాలతో - మిగతా3లో





## కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

- పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది.
- కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు
- భారత విదేశాంగ మంత్రి జై శంకర్

# సంపాదకీయం

## అమానవీయం- కులదురహంకారం

ఇప్పుడు కులం ఎక్కడుంది? అనే వాళ్లకి జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలో 17జూలై 2025న హత్యగావించబడ్డ నేతకాని కులానికి చెందిన సల్లూరి మల్లేష్ హత్య తిరుగులేని సమాధానంగా నిలుస్తున్నది. అంతేకాదు కులవ్యవస్థ సహజ లక్షణమైన నిమ్నోన్నతాల భేదభావం మనుషులను పశువుల్లుగా ఎలా మార్చగలదో, మానవత్వం కన్నా పరువు ప్రతిష్టలే విలువైనవన్న వికృత ఆలోచనలు మనుషుల బుర్రల్లో తిష్టవేస్తే ఏం జరుగుతుందన్న దానికి ఈ సంఘటనే తిరుగులేని ఉదాహరణ. దీనిపై ప్రశ్నలకు, సందేహాలకు సమాధానంగా నిలవడంలో మొదటిది మాత్రం కాదు, చివరిది కూడా కాకపోవచ్చు. సల్లూరి మల్లేష్ షెడ్యూల్ కులమైన నేతకాని కులానికి చెందిన, ఇంటర్ వరకు మాత్రమే చదువుకున్న యువకుడు. తను స్వయంగా ట్రాక్టర్లను, డోజర్లను, హార్వెస్టర్లను అద్దెకు తీసుకొని గ్రామంలో అవసరం ఉన్నవాళ్లకి వాటితో పనిచేసి పెట్టి పొట్టపోసుకుంటున్నాడు. ఇలా స్వశక్తితో ఉపాధి కల్పించుకుని ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్నాడు. ఇతనికి అదే గ్రామంలో మున్నూరు కాపు కులస్థుడైన నైనాల రాజిరెడ్డి కూతురితో ఏర్పడిన స్నేహం ప్రేమగా మారింది. ఇది రెండేళ్లపాటు సజావుగానే సాగింది.ఇంట్లో పెద్దలకి తెలిసిన తర్వాత కష్టాలు మొదలయ్యాయి. సహజంగానే నిచ్చెల మెట్ల కులవ్యవస్థలో పై మెట్ల స్థాయిలో ఉన్న అమ్మాయి అట్టడుగున ఉన్న అబ్బాయికి మధ్య స్నేహాన్ని అమ్మాయి కుటుంబం జీర్ణించుకోలేక పోయింది. మరీ ముఖ్యంగా తండ్రి రాజిరెడ్డికి ఈ వ్యవహారం సుతరామూ నచ్చలేదు. 2022లో ఈ ప్రేమ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించాలని అమ్మాయి తండ్రి రాజిరెడ్డి, మల్లేష్‌పై తీవ్రంగా దాడిచేసి గాయపరిచాడు. అప్పుడు మల్లేష్ ఫిర్యాదు మేరకు అమ్మాయి తండ్రి రాజిరెడ్డి అతని తమ్ముడు మల్లారెడ్డిలపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఓవైపు నడుస్తుండగానే కొన్నాళ్ల తర్వాత వారి మధ్య ప్రేమ తిరిగి యధావిధిగా కొనసాగింది. ఇది గిట్టని రాజిరెడ్డి అమ్మాయితో బలవంతంగా నాలుగు వేధింపు కేసులు కూడా మల్లేష్‌పై నమోదు చేయించాడు. అమ్మాయి తండ్రి నైనాల రాజిరెడ్డి ఆటో నడుపుకుంటూ ఉంటాడు. ఇరవై గుంటల భూమి మాత్రమే ఉంది. ఆర్థికపరంగా చూస్తే మల్లేష్ కాస్త ఆర్థికంగా బాగానే ఉన్నాడు.ఇక్కడే మనం సమస్యను అర్థం చేసుకోవ దానికి కీలకమైన విషయం గమనించాలి. రాజిరెడ్డి కూతికి పేదవాడైన కావచ్చు గాని కులానికి కాదు కదా! ఈ కుల దురహంకారం జీర్ణించుకున్న ఆయన పలుమార్లు మల్లేశ్‌ను బెదిరించాడు, ఘర్షణకు దిగాడు. దీనికితోడు పోలీసులు కూడా పక్షపాత వైఖరి అవలంభించి మల్లేష్ పై రౌడీషీట్ తెరిచారు. ఈ నేపథ్యాన్ని అంతా పరిశీలిస్తే వారిద్దరి పెండ్లికి అడ్డొస్తున్నదేమిటో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు, కులం.

విషయం ఇలా కొనసాగుతుండగా తనపై 2022లో దాడి చేసినందుకుగాను రాజిరెడ్డి అతని సోదరుడు మల్లారెడ్డిలపై మల్లేష్ పెట్టిన ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసు ఈ నెల18న మల్లేష్ సాక్ష్యాన్ని నమోదు చేయాల్సిన హియరింగ్ ఉంది. బహుశా అది నమోదైతే తనకు శిక్ష ఖాయమని రాజిరెడ్డి నిశ్చయించుకున్నాడు. రాజిరెడ్డి మల్లేష్‌ను హత్య చేస్తే కూడా అదే శిక్ష పడుతుందని, పైగా ఒకవేళ తన కూతురు మల్లేష్‌ను వివాహం చేసుకుంటే పోయే పరువు, తనకు జరిగే అవమానం కూడా తప్పిపోతుందన్న కుల దురహంకారంతో వి చక్షణ కోల్పోయిన రాజిరెడ్డి 17వ తేదీన మల్లేష్‌ను తన సోదరుడు మల్లారెడ్డి, వారి సన్నిహితులు కొందరితో కలిసి విచక్షణారహితంగా కత్తులతో పొడిచి చంపాడు. ఇది విషాదకర ఘటన. అయినప్పటికీ దీన్ని సాధారణంగానే చూసే సమాజం అనేక ప్రశ్నల్ని సంధిస్తున్నది. తనకన్నా పైన ఒకరున్నారన్న దాని కన్నా, తన కంటే కింద ఒకరున్నారన్న విషయం మనిషిని ఇన్ని వేల ఏండ్లుగా ఎలా తృప్తి పరచగలు గుతున్నది? కుల వ్యవస్థ స్వయంచాలితం, స్వయం ఉత్పాదకం కావడానికి ఎలా దోహదపడుతున్నది? పరువు అనే భావన, మనిషి ఆలోచన, చైతన్యాలను ఎలా ఏమార్చగలుగుతున్నది? వారు ఆయా స్థానాల్లో ఉండి వందల ఏండ్లుగా అమలై, తమ జీవితాల్లో భాగమై ఒక సంస్కృతిగా స్థిరపడి వ్యతిరేకించటానికి వీలు లేని ఒక బలవత్తరమైన ఛట్రంలో ఇమిడిపోయి ఉండటం దానికి ప్రధాన కారణం. అందులో నుంచి బయటపడటానికి మార్గం ఏదీ లేక పోవడం వల్ల తమ జీవితాల్లో పేరుకుపోయిన ఒత్తిడిని, పీడనని కింది కులాలపై ప్రయోగించడం ద్వారా రిలీజ్ చేసుకునే నిర్మాణ స్వరూపం ఈ కుల వ్యవస్థలో ఇమిడి ఉండటం మరో అంశం. దీనర్థం ఏమిటంటే కుల వ్యవస్థ ఏ అంచెలో చూసినా ప్రతి అంచ తీవ్రమైన పీడనను పొందుతూ దాన్ని కిందికి నెట్టివేస్తూ తిరిగి కింది నుండి కాస్త రిలీఫ్ పొందుతూ పై వర్గాలకు రిలీఫ్ అందిస్తూ తనను తాను సంతులితం చేసుకోవడం, ఈ విష వలయం నుంచి బయటపడే మార్గాలను మూసివేయడం ఈ వ్యవస్థ దశాబ్దాలపాటు కొనసాగటానికి కారణమైంది, మన్నికైన వ్యవస్థగా ప్రచారం చేసుకోవడానికి వీలు కల్పించింది. సుదృఢమైన ఈ కుల వ్యవస్థ భారతదేశాన్ని ఇన్ని వేల సంవత్సరాలుగా ఒక్కటిగా నిలబెట్టిందని గాంధీ అనగలిగారంటే కారణం ఇదే. ఈ వ్యవస్థ సృష్టించిన పరువు అనే భావన, మానవత్వాన్ని, చైతన్యాన్ని ఏమార్చి, మనుషులు విచక్షణా రహితమైన హింసకు పాల్పడడానికి ఎలా కారణం కాగలుగుతున్నది? అన్న ప్రశ్న మిగిలే ఉంది. మనిషి స్వార్థజీవి అన్న అభిప్రాయానికి జనసామాన్యంలో మాత్రమే కాదు, ఆలోచనపరుల్లో సైతం విస్తృతమైన ఆమోదమే ఉంది. మనుషులు పరువు కోసం చేసే హత్య వల్ల వారికి శిక్ష పడుతుందన్నది తెలిసే ఆ పని చేస్తున్నారు. శిక్ష అనుభవించటం సుఖమేమీ కాదు. సాధారణంగా స్వార్థం అంటే మనిషి సౌఖ్యం కోసం వెంపర్లాడటం, తాను, తన వాళ్లు మాత్రమే సుఖంగా ఉండాలని అనుకోవడం అనే అర్థం చెప్పుకోవచ్చు.అయితే పరువు కోసం లేదా కుటుంబ గౌరవం కోసం పాల్పడే హింస ఆయా వ్యక్తులకు సౌఖ్యాన్ని ఏమి తెచ్చిపెట్టదు, శిక్షలనే తెచ్చిపెడుతుంది. అయినా మనుషులు తమకున్న ఆధిప్యత వైఖరితో కష్టాలను ఎందుకు తెచ్చుకుంటున్నారు? కుల వ్యవస్థ స్వరూపంలో, మానవ స్వభావంలో, ఆచరణలో ఈ వైరుధ్యాన్ని సృష్టించగల నిర్మాణం ఏదైనా దాగి ఉందా? కుల వ్యవస్థలో దాగి ఉన్న హెచ్చుతగ్గుల భావన మనుషులను ముక్కలు ముక్కలుగా నరికి, చీల్చి వేసి ఏకాకులను చేసిన మాట కాదనలేని వాస్తవం. తమ అస్తిత్వాన్ని, తమ స్వేచ్ఛను సమూహపు అస్తిత్వంలో సమూహపు స్వేచ్ఛలో వెతుక్కునే సామాజిక నిర్మాణం ఉండి ఉంటే అందరి మధ్య ఐక్యతకు మానవత్వం ఒక అం తర్లీన సూత్రీకరణగా ఉ ండేది. కానీ ఈ దేశంలో నిర్మాణంలో ఉన్న కులం మనుషులను పక్కవాళ్లతో ఎటువంటి సంబంధం లేకుండా తమ విశిష్టతను కాపాడుకో వటమే అత్యున్నతమైన జీవిత విధానంగా మారడం. అదే వారి జీవితపు పరమావధిగా భావించే విధంగా ఆలోచన సరళిని రూపొందిం చడం. దాన్ని కట్టుదిట్టంగా, నిరంకుశంగా అమలు చేయడం మనుషులు ఇంత అమానవీయంగా వ్యవహరించడానికి కారణం.

# హాస్య దిగ్గజం అల్లు రామలింగయ్య

తెలుగు సినిమాకు దొరికిన అపురూపమైన కళాకారుడు అల్లు రామలింగయ్య. ఆయన నటించే ప్రతిపాత్ర ఆయనకే స్వంతమా అనే రీతితో నటించి నవ్వించిన సాటిలేని మేటి నటుడు అల్లు రామలింగయ్య. నిజానికి హాస్యానికి ఆయన అసలు చిరునామాగా మారారు. అయినా ఏ పాత్రలోకైనా పరకాయప్రవేశం చేసి మెప్పించారు. హాస్యాన్ని పండించారు. ఆకారంతో పనేమి? నవ్వించడమే నా అసలు పని అని నవ్వుకే నడకలు నేర్ప గలిగిన హాస్య నట దిగ్గజం అల్లు. రేలంగి తరువాత 'పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడుగా చరిత్ర సృష్టించారు. హోమియోపతి డాక్టర్‌గా పలు సేవాకార్యక్రమాలు అందించారు. తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా ఎంత బిజీగా వున్నా వైద్య వృత్తిని మాత్రం వదల్లేదు. వీలైనప్పుడు నటీనటులకు కూడా తన వైద్యాన్ని అందించారు. నిర్మాతగా మారి గీతా ఆర్ట్స్ బ్యానర్ స్థాపించి అనేక సూపర్‌హిట్స్ అందించారు.ఆయన నాటి స్వతంత్ర పోరాటంలో భాగస్వామిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. అల్లు రామలింగయ్య (అక్టోబర్ 1, 1922 – జూలై 31, 2004) నటునిగా, వైద్యుడిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా, తత్వవేత్త. లోతైన తత్వవేత్తగా, నిర్మాతగా, ఎందరికో మార్గదర్శకుడిగా, గురువుగా విభిన్న సేవలు అందించారు. ఆయన కుమారుడు అల్లు అరవింద్ సినీ నిర్మాతగా, . మెగా స్టార్, చిరంజీవి అల్లుడు, మనమళ్లు చరణ్, అర్జున్, శిరీష్ సినీ పరిశ్రమలో రాణించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 1922 అక్టోబర్ 1న అల్లు రామలింగయ్య జన్మించారు. పాలకొల్లులో ఉన్న క్షీర రామలింగేశ్వర స్వామి గుర్తుగా తల్లిదండ్రులు రామలింగయ్యని పేరు పెట్టుకున్నారు. అల్లు చదువులో పెద్దగా రాణించ లేదు. ఆకతాయిగా తిరుగుతూ అందరినీ అనుకరిస్తూ నవ్వించేవారు. ఇదే క్రమంతో నాటకాల్లో నటించాలనే ఉత్సాహం పెరిగింది. ఊళ్లోకి ఎవరు నాటకాల వాళ్ళు వచ్చినా వారి వెంటే తిరుగుతూ ఉండేవారు. వాళ్లతో స్నేహం చేయడం, ఏదైనా చిన్న వేషం ఇమ్మని అడగడం నిత్యకృత్యంగా చేసుకున్నారు. ఓ సారి వాళ్ల ఊళ్లో 'భక్త ప్రహ్లాద' నాటకం చూస్తుండగా.. బృహస్పతి వేషం వేస్తున్న పిల్లాడు బాగా చేయడం లేదనిపించి%ౌ%ఇంట్లోంచి బియ్యం దొంగతనం చేసి వాటిని అమ్మి నాటక కాంట్రాక్టరుకు మూడు రూపాయలు ఎదురిచ్చి ఆ వేషం తనే వేసిన తపన ఉన్న కళాకారులు. నాటకానుభవం పెద్దగా లేకున్నా కొద్దిపాటి నటనావగాహనతో తన వేషం మెప్పించారు. అలా మొదలైంది అల్లు నట జీవితం. అల్లు నాటకాల్లో నటిస్తూనే, తన సామాజిక బాధ్యతను గుర్తెరిగి గాంధీజీ పిలుపు నందుకుని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. జైలులో కూడా తోటివారిని పోగేసుకుని నాటకాలాడే వారు. మరోవైపు అంటరానితనంపై పోరు సలిపారు. అల్లు నాటాకాలు చూసిన గరికపాటి రాజారావు చిత్రసీమలో తొలిసారిగా 1952లో పుట్టిల్లు చిత్రంలో కూడు–గుడ్డ శాస్త్రి తరహా పాత్రను అల్లుచే వేయించారు. ఆ తరువాత హెచ్.ఎం.రెడ్డి వద్దంటే డబ్బులో అవకాశం వచ్చింది. పుట్టిల్లు చిత్రం నిర్మాణ కాలంలో తన భార్యా నలుగురు పిల్లలతో మదరాసుకు మకాం మార్చారు. అల్లు తన కుటుంబాన్ని పోషించేందుకు చాలా కష్టాలు పడ్డారు. మరోవైపు హోమియో వైద్యం నేర్చుకున్న అల్లు ఏమాత్రం తీరిక దొరికినా ఉచిత వైద్యసేవ లందించేవారు. ప్రారంభంలో ఎన్నో అవాంతరాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో చిత్రసీమలో నిలద్రొక్కు కున్నారు. అల్లు హాస్యపు జల్లునేకాదు కామెడీ విలనిజాన్ని కూడా రక్తి కట్టించాడు. రామలింగయ్యలో ఉన్న నటుడ్ని అద్భుతంగా వాడుకున్న దర్శకుల్లో విశ్వనాథ్ ఒకరు. మొదట్లో కామెడీ వేషాలే చేసినా%ౌ%నెమ్మదిగా కామెడీ విలనీ కూడా చేయడం ప్రారంభించారు. ఓ జమానాలో విలన్ వెనకాల ఉండే ఓ తరహా గుంటనక్క లాంటి పాత్రలో అల్లు రామలింగయ్య ఎక్కువగా కనిపించేవారు. రామలింగయ్యలో చిన్నతనం నుంచి ఓ మిమిక్రీ కళాకారుడు ఉన్నారు. ఈ కళను ఆయన చాలా పదిలంగా కాపాడు కుంటూనే వచ్చారు. అల్లు రామలింగయ్య నిర్మాతగా గీతా ఆర్ట్స్ బానర్ నెలకొల్పి బంట్రోతు భార్య, దేవుడే దిగివస్తే, బంగారు పతకం చిత్రాలను నిర్మించారు. చాలాకాలం తర్వాత అల్లు 90 దశకంలో డబ్బు భలే జబ్బు చిత్రం తీసారు. ముత్యాల ముగ్గు సినిమా చిత్రీకరణకు ముందు అతను కుమారుడు ఆకస్మికంగా మరణించినా బాధను మనసులో అణుచుకుని షూటింగ్‌లో పాల్గొన్నారు అల్లు. సుమారు 1030 సినిమాల్లో కామెడీ విలనీ, క్యారెక్టర్ పాత్రలు చేసారు. 1116 చిత్రాల్లో నటించాలనే కోరిక అతనుకు తీరలేదు. అల్లు అభినయించిన చాలా పాటలకు బాలు గళం సరిగా సరి పోయింది. మనుషులంతా ఒక్కటే చిత్రంలో ముత్యాలు వస్తావా అడిగిందీ ఇస్తావా అనే పాట అప్పట్లో సూపర్ హిట్. యాభైయేళ్ల పాటు సినిమాల్లో నవ్వుతూ నవ్విస్తూ యావత్ తెలుగు ప్రజానీకాన్ని అలరించిన అల్లును వరించిన సన్మానాలు, గౌరవాలు, అవార్డులు అసంఖ్యాకమైనవి. భారత ప్రభుత్వం 1990లో ' పద్మశ్రీ ' అవార్డుతో గౌరవించింది. రేలంగి తరువాత ' పద్మశ్రీ' అందుకున్న హాస్యనటుడు అల్లునే. 2001 వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యున్నత ' రఘుపతి వెంకయ్య ' అవార్డు ఇచ్చింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు. 2013లో భారత చలనచిత్ర పరిశ్రమ వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంలో విడుదలయిన 50 తపాలా బిళ్ళలలో ఒకటి అల్లు రామలింగయ్య జ్ఞాపకార్థం విడుదలయింది. పాలకొల్లులో ఆయన విగ్రహం నెలకొల్పారు.

అల్లు రామలింగయ్య 2004 జూలై 31 వ తేదీన తన 82 వ ఏట కన్ను మూసారు. మరణించే నాటికి తెలుగు చిత్రసీమలో అల్లు రామలింగయ్యది ప్రత్యేక స్థానం. రేలంగి, రమణారెడ్డి, కుటుంబ రావు, బాలకృష్ణ వంటివారి కాలంతో మొదలు ఈతరం హాస్యనటుల వరకూ కొనసాగిన ఏకైక హాస్యనటుడు అల్లునే. ఆమ్యామ్య.. అప్పుం అప్పుం లాంటి ఊతపదాలు అతను సృష్టించినవే.

అల్లు భౌతికంగా లేకపోయినా హాస్య రస ప్రధాన పాత్ర ధారిగా చిరంజీవిగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు..

# లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధం సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయటపడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపద్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగు బాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉ న్నాయి. కాల్పుల కారణంగా వందల మంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలా బాగ్ లో శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్ర జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసి కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉదం సింగ్ తల్లి 1901 తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉదం సింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడు సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడం హత్యాకాండకు సూత్రధారి అయిన డైయర్ను జెనరల్ మైకెల్ ఓడ్ వాయర్ ను హతమార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత 1940 మార్చి 13న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి, తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణ శిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు.

# భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు నండూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్హత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో ''ఆంధ్రప్రభ'' పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గోల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలోకనం', 'ఖారా?నాఖ్యానము', 'జేజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు.

ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ–నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభవాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు.తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది. 1993లో "హాస్య రచయిత"గా విశ్వవిద్యాలయ ప్రత్యేక గుర్తింపు పొందారు. అతని రచనా వైవిధ్యం, భాషలో సరళత, లోతైన విశ్లేషణ సామర్థ్యం, మరియు నిర్భయంగా భావాలు చెప్పగల ధైర్యం ఆయనను అసామాన్య రచయితగా నిలిపాయి. వ్యక్తిగతంగా ఆయన అతి సామాన్యుడిగా, మితభాషిగా, పరిపక్వ విశ్లేషణతో కూడిన అరుదైన వ్యక్తిగా పేరుగాంచారు. ఆయనతో పనిచేసిన యువ రచయితలు, పాత్రికేయులు ఆయన దగ్గర నుండి స్పష్టత, నిబద్ధత, శాస్త్రీయతను నేర్చుకున్నారు.

ఆయన సోదరుడు నండూరి రామ్మోహనరావు కూడా ప్రముఖ పాత్రికేయుడు. ఆయన భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి కూడా ఆయన వారసత్వాన్ని గౌరవించేవారే.నండూరి పార్థసారథి పేరు, రచనలు, విమర్శా ధృక్కోణం తెలుగుకు ఒక ఆత్మీయమైన ఖ్యాతిని తెచ్చాయి. ఆయన జీవితం ం రచనకు అంకితమైన జీవితం. ఆయన పదాలు ం నవ్విస్తూ, తోచిస్తూ, చదివించిన తర్వాత ఆలోచింపజేసే పదాలు. అలాంటి రచయితలను ఒక్కసారి చనిపోయారని చెప్పినా, నిజంగా వాళ్లు చదివే ప్రతి పాఠకుడి హృదయంలో నవ్యంగా పునర్జన్మిస్తుంటారు. తెలుగు పత్రికా, సాహిత్య రంగాలకు చేసిన ఆయన సేవలు ఎనలేనివి. నండూరి పార్థసారథి సాహిత్యమూ, దృక్కోణమూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. ఆయన జ్ఞాపకాలను, రచనలను మనం గౌరవంగా, స్ఫూర్తిగా భావించాలి.

# అలనాటి మేటి గాయకుడు రఫీ

హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. ఆయన ఉత్తర భారత ప్రముఖ నేపథ్య గాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు. కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం. తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటు దేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు. 'గావ్ కీ గోరి' అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ 'సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ' పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం నిజంగా మహమ్మద్ రఫీ యుగం. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు. రఫీ, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్య గాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది. మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కేలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం, జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డుతో పాటు పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు ఆయన్ని వరించాయి. హిందీతో పాటు 17 భారతీయ భాషల్లో 20వేలకు పైగా పాటలు పాడాడు. తొలితరం భారతీయ సినీ సంగీత సాగర ప్రయాణానికి దిక్సూచి లాంటి వాడు రఫీ. పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రిషీ కపూర్ వంటి మూడు తరాల బాలీవుడ్ నటులకు స్వరాలు అందించిన ఘనత రఫీ సొంతం. తెలుగు విషయానికొస్తే...తండ్రి ఎన్టీఆర్, కొడుకు బాలకృష్ణకు ప్లేబ్యాక్ అందించారు రఫీ. నౌషాద్ కోసం రఫీ మొత్తం 149 పాటలు, బర్మన్‌తో కలిసి 37 చిత్రాలలో పని చేశాడు, శంకర్ – జైకిషన్ కోసం రఫీ మొత్తం 341 సంఖ్యలను (216 సోలో) పాడారు. కల్యాంజీ ఆనంద్జీ రఫీ స్వరంలో సుమారు 170 పాటలు కంపోజ్ చేశారు. రవితో , మదన్ మోహన్‌తో , ఓ.పీ.నయ్యర్‌తో, లక్ష్మీకాంత్ – ప్యారేలాల్‌తో, రోషన్, జైదేవ్, ఖయ్యామ్, రాజేష్ రోషన్, రవీంద్ర జైన్, బాపి లాహిరి, సపన్ జగ్మోహన్ వంటి సంగీత దర్శకులందరికీ తరచూ పాడారు. ఉషా ఖన్నా , సోనిక్ ఒమి , చిత్రగుప్తా , ఎస్ఎన్ త్రిపాఠి , ఎన్. దత్తా మరియు ఆర్.డి బర్మన్ లాంటి సంగీత దర్శకులతో పని చేశాడు. అనేక ప్రైవేట్ ఆల్బమ్‌లను వివిధ శైలులు మరియు భాషలలో రికార్డ్ చేశాడు. గిన్నీస్ రికార్డు ప్రకారం భారతీయ భాషలలో 28,000 పాటలను రికార్డ్ చేసినట్లు పేర్కొన్నారు. రఫీ రెండు సినిమాల్లో నటించాడు. లైలా మజ్ను (1945) చిత్రంలో "తేరా జల్వా జిస్ నే దేఖా" మరియు జుగ్ను (1947) చిత్రంలో "వో అప్ని యాద్ దిలాన్ కో" పాటల కోసం తెరపై కనిపించాడు. 1948 – స్వతంత్ర భారత మొదటి సాంవత్సరిక ఉత్సవాలలో రజత పతాకాన్ని జవహర్ లాల్ నెహ్రూ చేతుల ద్వారా ప్రదానం చేయ బడింది. 1967 – భారత ప్రభుత్వంచే పద్మశ్రీ బిరుదు ప్రదానం చేయ బడింది. 2001 – హీరో హోండా, స్టార్ డస్ట్ మేగజైన్ లద్వారా "బెస్ట్ సింగర్ ఆఫ్ ద మిలీనియం గౌరవ ప్రదానం. 2013 – సి ఎన్ ఎన్.. ఐ బి ఎన్ పోల్ లో గ్రేటెస్ట్ వాయిస్ ఇన్ హిందీ సినిమాగా ఎన్నికయ్యాడు. "చౌధవీం కా చాంద్ హో" , "తేరి ప్యారీ ప్యారీ సూరత్ కో", "చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే", "బహారో ఫూల్ బర్సావో", "మై గావూ తుమ్ సోజావో", "ఖిలోనా జాన్ కర్", "క్యా హువా తేరా వాదా", ఇలా ఒక్కటేమిటి, రఫీ పాడిన ఎన్నో పాటలు చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి. తెలుగులో ఆయన పాడిన ప్రతి పాట ఆణిముత్యమే. 'భలే తమ్ముడు' చిత్రంలోని "ఎంతవారు కానీ వేదాంతులైనా కానీ", ఎన్టీఆర్ 'ఆరాధన'లో "నా మది నిన్ను పిలిచింది గానమై".. 'అక్బర్ సలీం అనార్కలి'లో ఆయన పాడిన "సిపాయి" పాట నేటీకి తెలుగు ప్రేక్షకుల్లో మనసుల్లో అలాగే నిలిచి వుంది. 1980 జూలై 31న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లి దాదాపు 40 ఏళ్లు దాటినా ఆయన స్వరం ప్రతిగుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అందుకే భారతీయ సినీ సంగీత ప్రపంచంలో రఫీ అమర గాయకుడిగా నిలిచి పోయాడు.

# పడకేసిన పరిపాలన తొండల గోపారం గ్రామపంచాయతీ

**:మందా సైదులు, సిపిఎం మధిర మండల కార్యదర్శి.**



మధిర, జూలై 30 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలో గ్రామపంచాయతీ పరిపాలన పడకేసిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు అన్నారు.మండలంలోని తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో తొర్లపాడు గ్రామం నందు దళిత కాలనీలో బోర్లు రిపేర్ అయి కాలం గడుస్తుంది తప్ప రిపేర్ చేసే వాళ్ళు కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. అధికారులకు నాయకులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని అన్నారు. త్వరలో బోర్లు రిపేర్ చేస్తామని చెప్తున్నారు తప్ప చేయటం లేదని నీళ్లు రాని సందర్భంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. గ్రామంలో మొరుగునీరు పారిశుధ్యం పడకేసింది దోమల మయంగా తమ కాలనీ ఉందని సిపిఎం నాయకులకు గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో దోమల మందు బ్లీచింగ్ చల్లడం లేదని అన్నారు. గ్రామ పరిపాలన అస్తవ్య స్తంగా మారిందని గ్రామస్తులు తెలియజేశారు.అధికారులు వెంటనే స్పందించి రిపేర్ లో ఉన్న బోర్లను వెంటనే రిపేర్ చేయాలని గ్రామంలో బ్లీచింగ్ దోమల మందు స్ప్రే చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, ఐలపోవు కాటయ్య, ఎల్లయ్య మద్దాల ఏబు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి అభివృద్ధి కై నిధులు మంజూరు చేయండి..



సత్తుపల్లి జూలై 30 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి శాసనసభ్యులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ దంపతులు బుధవారం హైదరాబాదులో పలువురు మంత్రులను కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి రహదారుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సత్తుపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రులు సత్తుపల్లి అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లుగా ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వెల్దండ జూలై 30 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని బండోనిపల్లికి చెందిన ఎనుముల నారాయణ రెడ్డి (శేఖర్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట్ రెడ్డి మండల ముఖ్య నాయకులతో కలిసి ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు

# ఆగస్టు 2 న చేలో ఢిల్లీ విజయవంతం చేయండి

**- రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్**




వరంగల్, జూలై 30(వుదయం జిల్లా ప్రతినిధి) : రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర లీగల్సేల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ హాల్ లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 2న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ ఏ ఐ సి సి లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింఘ్వి ఆధ్వర్యంలో జరగనున్న రాజ్యాంగ సవాళ్లు పై జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలనీ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గ,తో పాటు అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కానున్నారని అందుకు గాను తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా నుండి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, రాష్ట్ర కన్వీనర్లు ముదసిర్ అహ్మద్ కయ్యుమ్,పోషిని రవీందర్, రాజోజు వేణుగోపాల్,కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర వైస్ చైర్మన్లు నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్,తో పాటు సీనియర్ నాయకులు పసుల యాక స్వామి,, గునిగంటి శ్రీనివాస్, రఘుపతి, హరి హర కుమార్, అరుణ్ ప్రసాద్, సూరం నరసింహ స్వామి, దయాన్ శ్రీనివాసన్, శ్రీనాథ్, గంప వినోద్ కుమార్, మహేందర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువుల నిల్వలు తనిఖీ





అలంపూర్ జూలై 30 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఎర్రవల్లి మండలము లోని గ్రామాలైన కోదండాపురము, పుటాన్ దొడ్డి గ్రామాలను సందర్శించి వానాకాలంలో సాగు అయిన వివిధ పంటలను పరిశీలించారు. అనంతరం కోదండపురం స్టేజి నందు ఉన్న రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణంను స్థానిక మండల వ్యవసాయ అధికారి రవి కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వలను లైసెన్సు, ఎరువుల నిలువలు పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయనైనది. ఈ సందర్భంగా దుకాణదారునికి ఎరువులను రైతులకు ఆధార్ కార్డు తీసుకొని ఈ పాస్ మిషన్ ద్వారా క్రయవిక్రయాలు జరపాలని, సంచులపైన ముద్రించిన ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని ఆదేశించనైనది. రైతులు తమకు కావలసిన మేరకు మాత్రమే కొని వాడుకోవాలని ఎక్కువ మొత్తంలో యూరియా వాడడం వలన పంటలకు లాభం కంటే నష్టమే జరుగుతుందని రైతులకు వివరించి రెండవసారి యూరియ వాడాలనుకునే రైతులు సూక్ష్మ రూపంలో దొరికే నానో యూరియా నానో డిఏపిలను ఒక ఎకరానికి 500 మిల్లీలీటర్లు, 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా దుకాణంలో సరుకుల వివరాలు, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినది. ఈ కార్యక్రమం లో ఏవో తో పాటు డీలర్ రవికుమార్, రైతు రామ్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచితమెగా ఆరోగ్య శిబిరం



నారాయణపేట టౌన్ జూలై 30(వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్ యశోద కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితంగా ఆరోగ్య శిబిరం బుధవారం విజయవంతం అయ్యింది. యశోద కేర్ హాస్పిటల్ లో డాక్టర్ రాజ్ కుమార్,ప్రీతి రెడ్డి పర్య వేక్షణలో శస్త్ర చికిత్స, స్త్రీ వైద్యం పై నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం లో 200మంది పాల్గొన్నారు. వారికి ఉచిత రక్తపరీక్ష లతో పాటు మందులుఅందించారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం లో పాల్గొన్నావారికి అల్ప ఆహార పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, కార్యదర్శి సాయినాథ్, కోశాధికారి రాధ, సదా నంద్ చారి, బీం చందర్ గౌడ్, శ్రీనివాస్ లాహోటి, కృష్ణమూర్తి, డాక్టర్ సాయిబాబా, సురేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

**భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ జూలై 30(వుదయం ప్రతినిధి పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణ కేంద్రంలోని శాసనపల్లి రోడ్డులో ఉన్న కాశీనాథేశ్వర కాలనీలో మంగళవారం కాలనీవాసులు, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే తప్పనిసరిగా అందరూ మొక్కలను నాటాలని కోరారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు తమ ఫౌండేషన్ ద్వారా మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఫౌండేషన్ సభ్యులు, కాలనీవాసులతో మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గద్దం తిప్పమ్మ, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహనాయుడు, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నర్సింహ, శ్రీనివాస్, ఎం.సంతోష్, వెంకటరావు, నాగురావు, రాజప్ప గౌడ్, బస్వరాజ్, విశాక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంను చిదిమేస్తున్న పుస్తకాల బరువు

- ♦ అధికంగా కొనుగోలు చేయిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు
- ♦ విద్యార్థుల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం





అలంపూర్ జూలై 29 (వుదయం ప్రతినిధి) ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఒత్తిడితో కూడిన విద్యా బోధనతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు బండెడు పుస్తకాలతో కుస్తీ పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారు. కేజీల కేజీల బరువైన పుస్తకాలను మోస్తూ పాఠశాల విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చదువుకునేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బడి పుస్తకాలను మోయడం వల్ల వేలాది మంది పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వైద్యులు గగ్గోలు పెడుతున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల భారం ఎక్కువగా ఉంటుంది.

**-ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం**

జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 600 పైగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు లక్షల మంది లోపు ఏటా చదువుతున్నారు. సర్కారు బళ్లను మినహాయిస్తే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల స్కూలు బ్యాగుల బరువు అధికంగా ఉంటోంది. టెక్నాలజీ రోజు రోజుకూ అభివద్ధి చెందుతున్నా విద్యా విధానంలో మార్పులు కానరావడం లేదు. చదువుల భారంతో పుస్తకాల బరువుతో విద్యార్థులు సతమతమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎన్ని ఎక్కువ పుస్తకాలు ఉంటే అంత బాగా చదువుతారనే పరిస్థితిలోకి ఆయా విద్యాసంస్థల ప్రచారం నిర్వహిస్తున్నాయి. తమ వ్యాపార స్వలాభం కోసం అవసరానికి మించి పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు భారీగా పుస్తకాలను కొనుగోలు చేస్తున్నాయి. వాటి ధరలను విపరీతంగా పెంచి విక్రయాలు జరుపుతున్నాయి అయినా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

**ప్రభుత్వ నిబంధనల ప్రకారం**

సాధారణంగా 8 నుంచి 10 తరగతి చదివే ఆరోగ్యకరమైన చిన్నారి బరువు 25 నుండి 35 కేజీలు ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు 10 నుంచి 15 కేజీల బరువున్న పుస్తకాల బ్యాగులను మోసుకుంటూ వెళుతున్నారు. నిబంధనల ప్రకారం 1 తరగతి విద్యార్థి 750 గ్రాములు, 2వ తరగతి 2 కేజీలు, 3, 4 తరగతుల పిల్లలు 3 కేజీలు, 5వ తరగతి 4 కేజీలు, 6 తరగతి 6 కేజీలు, 7వ తరగతి 8 కేజీలు, 8వ తరగతి 10 కేజీలు, 9, 10 తరగతుల పిల్లలు 12 కేజీలు మాత్రమే బరువు మోయాల్సి ఉంది. ఈ నిబంధనలకు భిన్నంగా రెట్టింపు బరువు మోస్తున్నారు.

**విద్యార్థుల అనారోగ్య సమస్యలు**

ఆయా స్కూల్ బ్యాగులను మోస్తున్న విద్యార్థులు చిన్న వయసులోనే నడుము, మోకాళ్ల నొప్పులు, ఇతరత్రా అర్థో సమస్యలతో బాధ పడుతున్నట్లు తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూలు బ్యాగుల బరువును తగ్గించాలని భావించిన ప్రభుత్వం గతంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలకు పలు మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ వీటిని అమలు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

**పట్టని ప్రైవేట్ విద్యాసంస్థలు**

బరువులు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని యూనిసెఫ్తో బాటు వివిధ సంస్థల సర్వేలు చెబుతున్నాయి. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది. క్లాస్వర్క్, హోమ్ వర్క్ కోసం ప్రత్యేకంగా వేరువేరు నోట్ బుక్కులు ప్రతిరోజూ తెప్పిస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోట్బుక్కులను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, ర్యాక్లను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. కానీ ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ ఏర్పాట్లు లేవు. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్ను, మోకాళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుందని, మోకాళ్ళ నొప్పులు, వెన్నెముక, సయాటిక, ఇతర ఆర్థో సమస్యలు వస్తాయని ప్రభుత్వ చిన్నపిల్లల వైద్య నిపుణులు నాగార్జున తెలిపారు. కావున ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాల బరువు ఉంటే చదువుతో పాటు విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని డాక్టర్. నాగార్జున తెలిపారు. ఈ విషయంపై జిల్లా విద్యాధికారిని చరవాణిలో సంప్రదిస్తే అందుబాటులోకి రాలేదు.





# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా జూలై 31(వుదయం ప్రతినిధి): ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో స్థానిక ప్రజలకు మరింత వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్.ఐ. శ్వేతతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగు నీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను అందించి క్రీడారంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సమయం పాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణాన్ని సందర్శించి స్టాకు నిల్వలు, ధరల పట్టిక, రశీదు పుస్తకాలను పరిశీలించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రశీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డి.సి.ఎం.ఎస్. రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా అంశాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ది పొందిన లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం, జిల్లా వ్యవసాయ అధికారి భుక్య ఛత్రు, తహసిల్దార్ సదానందంతో కలిసి మండలంలోని దాంపూర్ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిసరాలు, ఆహార నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన మందులు, పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వైద్య పరీక్షలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

మధిర జూలై 30 (వుదయం ప్రతినిధి) మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ బీసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపులో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు ఈ నెపాన్ని బిజెపి పై నెట్టి కాంగ్రెస్ బిజెపి డ్రామాలు ఆడుతు బీసీ ప్రజలను మోసం చేస్తున్నాయి. పార్లమెంట్లో చట్టం కాకుండా బీసీ రిజర్వేషన్ ఆమోదం పొందదు అని తెలిసి కూడా ఎన్నికల ముందు దొంగ హామీలు ఇచ్చి అసెంబ్లీలో బిల్లు పెట్టి రాష్ట్రపతికి పంపించి మరలా ఇక్కడ ఆర్డినెన్స్ పేరుతో దొంగ నాటకం ఆడారు గవర్నర్ న్యాయ సలహాకు పంపడం ద్వారా కాంగ్రెస్ ఆడిన నాటకం బయటపడ్డది కాంగ్రెస్ పార్టీ బీసీ లకు రిజర్వేషన్ ఇవ్వటం అనేది ఒక నాటకం,బిజెపి వాళ్లు బీసీ జాబితాలో ముస్లింలు ఉన్నారని మేము దానికి సపోర్టు ఇవ్వమని కాంగ్రెస్తో కలిసి నాటకాలు ఆడుతున్నారు.రాబోయే కాలంలో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం జరుగుతుంది దానికి నాందిగా ఆగస్టు 8వ తారీఖున కరీంనగర్ లో భారీ బహిరంగ సభ ద్వారా మా పోరాటం ఉధృతం అవుతుంది. పోరాటాల ద్వారా మా బీసీ హక్కులను మేము సాధించుకుంటాం మీ కాంగ్రెస్ అబద్ధపు హామీలను చేతగానితనాన్ని బీసీల అందరికీ ఇంటింటికి తెలియపరుస్తాం రాబోయే కాలంలో పెద్ద పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ బిసి నాయకులు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారునాగేశ్వరరావు,పార్టీ పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ వై వి అప్పారావు,మాజీ సర్పంచులు మేడిశెట్టి నాగేశ్వరరావు, సవరం వెంకటేశ్వర్లు, చింతల కృష్ణ, బీసీ నాయకులు ముత్తవరపు ప్యారి,మునగా వీరబాబు,లంకెమల్ల నాగేశ్వరరావు, నాగులవంచ రామారావు, మెట్టెల ప్రసాదు,కంచం గోపి, సంపసాల కొండ, ఆరుద్ర కొండలరావు, కోలా కొండ, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ది దొరల పాలన, కాంగ్రెస్ ది ప్రజాపాలన: మల్లు నందిని విక్రమార్క

మధిర జూలై 30 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది మహిళా ప్రభుత్వం మహిళల కలలను నిజం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.భట్టి విక్రమార్కని మధిర నియోజకవర్గ ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉంది.18నెలలుగా ఎన్నో నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చారు.ఈ అభివృద్ధిరంతా ప్రజలకు కార్యకర్తలే తెలియజేయాలి.వంగవీడు గ్రామంలో 600 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.ఆ లిఫ్ట్ ఇరిగేషన్ తో ఎర్రుపాలెం మండలం వరకు పంటలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం లభిస్తుంది.మధిరనియోజకవర్గంలో అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు మంజూరు చేయించారు.టిఆర్ఎస్ ప్రభుత్వము10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఒడిగడుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పులను తీర్చుకుంటూ,ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖునే జీతాలను చెల్లిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.భట్టి విక్రమార్క అమెరికాలో స్కూల్స్ కంటే అన్ని విధాలమెరుగైన సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ మన నియోజకవర్గంలో నిర్మిస్తున్నారు. నూటికి నూరు శాతం నియోజకవర్గంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన పైన ఉన్నది. మాటూరు ట్యాంక్ బండుకు 90 లక్షలు,మధిర ట్యాంక్ బండుకు అదనంగా 6 కోట్లను, నియోజకవర్గంలో అనేక లింకు రోడ్లను నిర్మించారు.

మండల కమిటీ సహకారంతో అన్ని గ్రామ పంచాయతీలను ఎగగ్రీవం చేసుకునే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు పైనే ఉంది. ఇతర పార్టీల నుండి వచ్చిన వారు మనవారే వారిని కూడా కలుపుకుంటూపోవాలి. అందరూ కలిసి పనిచేయాలన్నారు




# విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఐనవోలు మండలం మరియపురంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను, అంగన్ వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

హనుమకొండ, జూలై 30(వుదయం జిల్లా ప్రతినిధి) : విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మరియపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలోని మూడు, ఐదో తరగతి విద్యార్థులను, ఉన్నత పాఠశాలలోని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను గణితానికి సంబంధించిన అంశాలను కలెక్టర్ అడగగా విద్యార్థులు సమాధానమిచ్చారు. విద్యార్థులతో పాఠ్యాంశం పఠనం చేయించారు. బోధన అంశానికి సంబంధించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు బోర్డుపై రాయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా పద్ధతిని కలెక్టర్ గమనించారు. పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగదిని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని వంట కార్మికులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. ఐనవోలు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను చదువుతున్న చిన్నారుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న చిన్నారుల తల్లులు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎంతమంది చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని అంగన్వాడి టీచర్, స్థానికులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో



కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని, గ్రామానికి చెందిన ఐదేళ్ల లోపు చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పర్యావరణ సంరక్షణ పై, పచ్చదనం వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కలిగించాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సూచించారు.**

రంగారెడ్డి జిల్లా జూలై 31(వుదయం ప్రతినిధి): బుధవారం TV 9 ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అమన్ గల్ మండలంలోనిగుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమంలో రాష్ట్రఅటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని సీడ్ బాల్స్వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీడ్ బాల్ తయారీ పురాతన కాలం నాటిదని,జపాన్ లో సీడ్ బాల్ తయారీ విధానం ఉండేదని, విత్తన బంతులను బంక మట్టి,కంపోస్ట్ వంటి వాటితో కలిపి బంతులుగా తయారు చేస్తారని, అడవులలోని ఖాళీప్రదేశాలలో, మనుషులు, వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో ఈ విత్తన బంతులనువిసిరితే చాలు వాటిలో ఉన్న విత్తనాలు మొలకెత్తుతాయని అన్నారు. ఇది సహజంగామొక్కలు పెరిగేలా చేస్తుందని, రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు,వాటికవే మొక్కలు మొలకెత్తుతాయని తెలిపారు. స్థానిక విత్తనాలు, బంకమట్టి,కంపోస్ట్ మిశ్రమంతో తయారు చేయబడిన విత్తన బంతులను (సీడ్ బాల్స్) బహిరంగలేదా బంజరు ప్రాంతాలలో వేయడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు.విరివిగా చెట్లను నాటడం వలన అడవిని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునిఅన్నారు. రాష్ట్రమంతట పచ్చదనం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ చెట్లను నాటలనిఅన్నారు. చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని,జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారావర్షాలు సకాలంలో కూరుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని,భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా



వనాలనుపెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. ప్రతీ ఇంట్లో కనీసం రెండుమొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణరాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లవిగ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను భాగస్వాములనుచేయడం ఎంతో సంతోషంగా ఉందని, పిల్లలకు చిన్నతనం నుండే ప్రకృతి పట్ల,పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఇది చాలా మంచికార్యక్రమమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తొడ్పడాలనిపిలుపునిచ్చారు. ఓపెన్ ఫారెస్ట్‌లో చెట్లను నాటడం కష్టంగా మారినప్పుడు ఈసీడ్ బాల్ (విత్తన బంతులు) కార్యక్రమం బాగా పని చేస్తుందన్నారు.పర్యావరణానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని ఇలాంటికార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం మంత్రివిద్యార్థులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో, అధికారులతో కలిసి విత్తనబంతులను గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట చీఫ్ కనసర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రియాంకవర్గీస్, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారిసుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# త్వరితగతిన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి



వెల్దండ జూలై 30 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ బీఆర్ఎస్ నాయకుడు గండికోట కాంట్రాక్టర్లు బిటి రోడ్డు కోసం రోడ్డు తవ్వి కంకర పోశారని బిటి వేయకపోవడంతో కంకర రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర రైలు సెప్టెంబర్ 9వ తేదీ నుండి ప్రారంభం

ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి): గుర్తింపుపొందిన ఇండియన్ రైల్వేస్ , భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు , సౌత్ స్టార్ రైల్ ఈ యాత్ర సెప్టెంబర్ 9వ తేదీ నుండి ప్రారంభమవుతుందని , పవిత్ర క్షేత్ర దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ & టూర్ టైమ్స్ డైరెక్టర్ జీ.విఘ్నేష్ తెలిపారు . గూడూరు , నెల్లూరు , ఒంగోలు , చీరాల , గుంటూరు , మిర్యాలగూడ , నల్గొండ , హైదరాబాద్ , కాజీపేట స్టేషన్లలో యాత్రికులు రైలు ఎక్కే వీలుందన్నారు . ఈ యాత్ర పదిహేను రోజులు జరగనుందన్నారు . ఇండియన్ రైల్వేస్ , భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు , సౌత్ స్టార్ రైలు , భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన అగ్రశ్రేణి టూరిస్ట్ రైలు ఆపరేటర్ 'టూర్ టైమ్స్' ఈ యాత్రకు నడుం బిగించిందన్నారు . ఈ యాత్రలో ఉజ్జయిని , ఓంకారేశ్వర్ , ద్వారకా , సిద్ధ పూర్ , మధుర , అయోధ్య , ప్రయాగ్ రాజ్ , వారణాసి , గయ వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను కవర్ చేయనున్నామని చెప్పారు . గతంలో ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ ప్యాకేజీకు విశేష స్పందన లభించిందన్నారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , తమిళనాడు రాష్ట్రాల నుంచి 650 మంది యాత్రికులతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు . ఈ సందర్భంగా టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలు , పురాణాల ప్రకారం ఈ యాత్రలో ఉన్న క్షేత్రాలు ఎంతో పేరుగాంచాయన్నారు . ఇవి మానవ శరీరంలోని వివిధ శక్తి కేంద్రాలను సూచిస్తాయని చెప్పారు . అవి.. అయోధ్య (మనస్సు), మధుర (హృదయం), కాశీ (సహస్రార చక్రం), ఉజ్జయిని (నాభి), ద్వారకా (పాదాలు), గయ (పితృ మోక్ష స్థలం), మాతృ గయ (మాతృ మోక్ష స్థలం) అన్నారు . ఈ ప్రత్యేక టూరిస్ట్ రైలు యాత్రికులకు పలు అనుభవాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు . ఈ రైలులో లోపల , బయట దక్షిణ భారత భోజనం అందుబాటులో ఉంటుందన్నారు . లగేజ్ భారం ఉండదన్నారు . దర్శనానికి అవసరమైన బ్యాగ్ మాత్రమే మోయాల్సి ఉంటుందని చెప్పారు . ఈ ప్యాకేజీపై ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు . థర్డ్ ఏసీ (కంపర్ట్) రూ.45,750, సెకండ్ ఏసీ (డీలక్స్) రూ.54,100, ఫస్ట్ ఏసీ (లగ్జరీ) రూ.69,500 అన్నారు . ఈ యాత్ర టికెట్లను ఫోన్ 93550 21516 కాల్ చేసి బుక్ చేసుకోవచ్చున్నారు . ఆన్లైన్ బుకింగ్ కోసం www.tourtimes.in సందర్శించవచ్చున్నారు . ఈ సమావేశంలో టూర్ టైమ్స్ మేనేజర్ యాకేశ్ పాల్గొన్నారు . ఆసక్తి గల వారు టికెట్స్ బుక్ చేసుకోండి మరింత సమాచారం కోసం ఈ క్రింది నెంబర్లు సంప్రదించవలసిందిగా 9848343882 , 6303093338 కోరారు .



# విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**-జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్**



లక్షెట్టిపేట, జులై 30 (వుదయం ప్రతినిధి): విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి కాస మల్ల సాయి కిరణ్ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ... విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు . అలాగే విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ప్రిన్సిపాల్ రామ కళ్యాణి, న్యాయవాదులు జి. పద్మ గడిగొప్పుల కిరణ్, ఎన్. రాజేశ్వర్, శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పభుత్వమే ఆదుకోవాలి

చొప్పదండి, జూలై 30(వుదయం ప్రతినిధి): చొప్పదండి పట్టణానికి చెందిన జెడ్పోల్ లక్ష్మణ్ ప్రభుత్వమే తనను ఆదుకోవాలని అర్థిస్తున్నాడు. లారీ డ్రైవర్ గా, టైర్ల కంపెనీలో వర్కర్ గా పనిచేసిన తాను తీవ్ర అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో వైద్యులు కుడికాలు పూర్తిగా తీసివేయడంతో పాటు, రెండవ కాలు వేల్లు కూడా పూర్తిగా పాడయ్యాయి. తన భార్య కూడా అనారోగ్యంతో బాధపడుతుందని, పూట గడవని స్థితిలో ఉన్నామని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నిర్మల్, జూలై 30(వుదయం ప్రతినిధి): ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందర జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను ఒకరిని ప్రభుత్వ ఆసుపత్రికి మరొకరిని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. వివరాలు తెలియవలసి ఉంది. ఇందులో ఒకరికి తీవ్ర రక్తస్రావం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

# దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

ముథోల్, జూలై 30(వుదయం ప్రతినిధి): భూభారతికి వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని మంచిర్యాల అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఆదేశించారు. బుధవారం జన్నారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, దరఖాస్తులను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం మోర్రిగూడ సమీపంలోని రైస్ మిల్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డీటీ రామ్మోహన్ పాల్గొన్నారు.

# ఆగస్టు 3న జిపి కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి



హనుమకొండ, జూలై 30(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా 2వ మహాసభలు హనుమకొండ నగరంలోని అలంకార్ జంక్షన్లో ఉన్న టిఎన్జిఎస్ భవన్లో జరిగే మహాసభల్లో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈరోజు సుందరయ్య భవన్లో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని చక్రపాణి మాట్లాడుతూ........ గ్రామపంచాయతీ కార్మికులకు నష్టదాయకమైన,పని భారాన్ని పెంచి బానిసలుగా మార్చే మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, కేటగిరీలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని, రెండవ పిఆర్సి పరిధిలోకి వేతనాలు తీసుకురావాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత ,అర్హత కలిగిన వారికి ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ ,పిఎఫ్ లాంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలనిఆయన డిమాండ్ చేశారు. కారోబార్, బిల్లు కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ లాంటి అనేక సమస్యలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపైన మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతుందని అలాగే నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. వీరి సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తు ఆందోళన పోరాటాలు నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. మహాసభకు జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గబ్బెట. యాకయ్య జిల్లా నాయకులు బండా సాంబయ్య, భోగం రమేష్, ఈసంపల్లి ఐలయ్య, గాదె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిన పాలిటెక్నిక్ సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశం

బెల్లంపల్లి, జులై30 (వుదయం ప్రతినిధి) సింగరేణి కాలరీస్ నస్పూర్ లోని పాలి టెక్నిక్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో కౌన్సిలింగ్ అనంతరం మిగిలి ఉన్న సీట్లను తక్షణ ప్రవేశం కింద భర్తీ చేయనున్నారని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రవేశాల కోసం సింగరేణి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కళాశాలలో మొత్తం మిగిలి ఉన్న సీట్లు సీట్లు 66 కాగా అందులో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ విభాగం సీట్లు -6 , మెకానికల్ సీట్లు -23, సివిల్ సీట్లు 27, మైనింగ్ సీట్లు - 10 ఖాళీగా ఉన్నాయన్నారు. పాలిసెట్ అర్హత కలిగిన విద్యార్థులు ధృవీకరణ పత్రాలతో 07.08.2025 రోజున నిర్వహించనున్న స్పాట్ అడ్మిషన్( తక్షణ ప్రవేశం) కు హాజరు కావాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్ లేదా మరిన్ని వివరాలకు ( www.scp.scpolytechnic.Com ) సందర్శించాలని జి ఎం తెలిపారు.

### మాజీ ఎంపీ నామ, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా ఖమ్మం నం దు నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ - ఎలైట్ ప్రారంభం



ఖమ్మం జూలై 30(వుదయం ప్రతినిధి): ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హెూల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు లినామ నాగేశ్వరరావులి, ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు లిసండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ – ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ఫార్మా డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి) ను అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని రేగళ్ల కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, వెూరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎన్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్,

ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో పద్మశాలి సంఘం ఎన్నికలు.

### అధ్యక్షులుగా గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బాల్నె జగన్.



నర్సంపేట జూలై 30(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా గాజుల సాంబయ్య, మరియు ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ ని, మరియు మండల కమిటీ ఇన్చార్జ్ లుగా గుళ్ళపల్లి సుధాకర్ బలభద్ర రవీందర్, దిడ్డి గణేష్, రాంపెల్లి లింగమూర్తి, బూరచంద్రరావు లను వరంగల్ జిల్లా అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా మాజీ కార్పొరేటర్ సంగెపు శ్రీనివాసు ల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని ఉద్దేశిస్తూ నూతనంగా ఎన్నికైనటువంటి గాజుల సాంబయ్య, బాల్నె జగన్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు కేటాయించిన పదవులకు న్యాయం చేకూరుస్తామని కులాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని నూతనంగా సభ్యత్వ నమోదు పది రూపాయలతో స్వీకరించిన వారికి 10 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ కల్పిస్తామని ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకుంటామని పద్మశాలి కుల వైభవాన్ని చాటి చెబుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ పద్మశాలీలు, ప్రతి ఒక్కరూ అఖిలభారత పద్మశాలి సంఘం యొక్క సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్, కూచన లింగయ్య, తుమ్మ ఏకాంబరం, పెండం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య,

కొండ్లె క్రాంతి కుమార్, సమ్మయ్య, బంక పరమేష్, సామల సత్యం, కొబ్బరికాయల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వి. హెచ్. పి నూతన అధ్యక్షురాలికి సన్మానం



నారాయణపేట టౌన్ జూలై 30(వుదయం ప్రతినిధి) నారాయణ పేట జిల్లా నూతన విశ్వహిందూ పరిషత్ అధ్యక్షురాలు గా ఎన్నికైన కీర్తి శేషుల డాక్టర్ రాంబాబు సతీమణి బి సురేఖని బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నమాజి, జిల్లా అధ్యక్షులు కె సత్యదేవ్, పట్టణ అధ్యక్షులు వినోద్ కుమార్,మాజీ సర్పంచ్ సాయిబన్న ఉన్నారు.

# 24వ డివిజన్లో రేషన్ కార్డు పంపిణీ చేసిన కార్పొరేటర్ కమర్తపు మురళి

ఖమ్మం జూలై 31(వుదయం ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డు అనేది ఒక వరం లాంటిదని , గత ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అభివృద్ధిలో , సంక్షేమంలో ఈ ప్రభుత్వం ముందుందని అన్నారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నియోజవర్గంలో దాదాపు పదివేల రేషన్ కార్డు మంజూరు అయ్యాయని దీంతోపాటు అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు . గత ప్రభుత్వంలో పేద ప్రజలు రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురయ్యారు . ఈ సందర్భంగా రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు . రేషన్ కార్డు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని దీనివల్ల సంక్షేమ ఫలాలు



లభిస్తాయని కావున రేషన్ కార్డు లేనివాళ్లు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకుని కార్డును పొందాలని సూచించారు . ప్రతి ఒక్క పేద , నిరుపేద ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి , మంత్రి తుమ్మలకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న , పొలురి నాగార్జున , సురపానేని సురేష్ , సురపానేని రవీందర్ , మహేష్ , డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేఖ భార్గవి , మరికంటి అనూష , పొనుగోటి స్వప్న , యలమద్ది లక్ష్మి , జోయ మరియు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జులై 30(వుదయం ప్రతినిధి) :ఉపాధి హామీ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేస్తూ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు చిట్యాల మండలం



గుంటూరుపల్లి గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో 40 లక్షల రూపాయల వరకు అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్లో తేల్చడం జరిగిందని దీనికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి స్థానిక పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తూ ఎవరైతే అవినీతికి పాలు పడ్డారో వారి నుండి డబ్బులు రికవరీ చేసి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పనులు ఆ గ్రామంలో ఎక్కడెక్కడ జరిగినవో సమగ్రమైన విచారణ చేసి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమానికి పాల్పడిన ఎవరైనా వారి మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని నిరుపేద ప్రజలకు అండగా నిలబడి వారు కష్టపడి పని చేసిన వారికి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలి అని కోరారు

సమగ్ర విచారణ జరగకపోతే చర్యలుతీసుకోకపోతే ఆ గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్ రాజు పాల్గొన్నారు.

# పిసా- గ్రామసభ వాయిదా....



చంద్రుగొండ, జులై30 (వుదయం ప్రతినిధి) :కోరం లేక పిసాగ్రామసభను వాయిదా వేసిన్నట్లు ఎంపిడిఓ అశోక్ తెలిపారు. బుధవారం చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన మద్యంషాపుల నిర్వహణపై పిసా గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి వచ్చిన సూచనలు, సలహాలను అధికారులు నమోదు చేసుకున్నారు. గ్రామసభకు కావాల్సిన సంఖ్య(ప్రజలు) రాకపోవడంతో గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. త్వరలో మళ్లీ ఎప్పుడు గ్రామసభను నిర్వహించే తేదిని ప్రకటిస్తామన్నాడు. సభలో ఎంపిఓ ఖాన్, జిపి సెక్రటరీ రాజేందర్, గ్రామస్తులు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలకు చేయూత



వెల్దండ జూలై 30 (వు దయం ప్రతినిధి) ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన మాడ్గుల రంగయ్య,కాటిక బాల్ రాం కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాయితి కిషోర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాధితులకు తన వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని వేర్వేరుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పు ఎర్రయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు తక్కళ్ళపల్లి జగన్, కాటిక సురేష్,తక్కళ్ళపల్లి మల్లయ్య, పోలె జంగయ్య,కొప్పు కృష్ణయ్య,కాటిక రమేష్,ఆదర్శ్ రెడ్డి,పరుష రాములు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. సుధాకర్ నాయక్





కాసిపేట జులై 30 (వుదయం విలేకరి) సీజనల్ వ్యాధులపై ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. సుధాకర్ నాయక్ అన్నారు బుధవారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా గ్రామాలలో సీజనల్ వ్యాధుల పై, వైద్య సిబ్బంది తీసుకుంటున్న నివారణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. సుధాకర్ నాయక్ పలు సలహాలు సూచనలు అందించారు. పీహెచ్‌సీ పరిధిలో అందుతున్న సేవలు, రికార్డులు రోగుల రిజిస్టర్, ల్యాబ్, వార్డు, మెడిసిన్ స్టాక్ శానిటేషన్ పరిస్థితులు పరిశీలించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన పర్యవేక్షణ, నియమిత వైద్య సేవలు, ప్రబల జ్వరాల నివారణ కోసం ప్రతి ఒక్క సిబ్బంది తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల లో అవగాహన పెంచేందుకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మామిడిగూడ గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి రోగి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటి డ్రై డే కాలువ వద్ద టెమీఫాస్ స్ప్రే చేయించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి తెలిపారు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వెంట కాసిపేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ విద్య సిహెచ్ఓ వెంకటేశ్వర్లు సూపర్వైజర్లు సరోజ యశోద లాప్ టెక్నిషన్ గోపి హెల్త్ అసిస్టెంట్ నారాయణ ఏఎన్ఎం జ్యోతి స్థానిక ఆశా వర్కర్లు ఉన్నారు

# ఇందిరా మహిళా డైరీ పాడి గేదెల లబ్ధిదారులకు అవగాహన సదస్సు



మధిర,జూలై 30,(వుదయం ప్రతినిధి) మధిర మండల స్థాయిలో మధిర ఎంపీడీవో ఆఫీస్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కలెక్టర్ ఆదేశానుసారం ఇందిరా మహిళా డైరీ పాడి గేదెల లబ్ధిదారులకు అవగాహన కల్పించినారు ఈ సదస్సులో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పురంధర్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిపిఎం శ్రీనివాస్,ఏపీఎం సుబ్బారావు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి పాల్గొని లబ్ధిదారులకు పాడి గేదెల ఎంపిక,పశుపోషణ,పాడి పశువుల పెంపకం,పాల దిగుబడి,ఇతర వ్యాధులు, మరియు వెన్న శాతం,పాల సేకరణ గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించినారు.ఈకార్యక్రమంలో దీపికలు పశు సంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులను అనుకున్నది సాధించేలా తోడ్పాటును అందిస్తున్నాం

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్





అశ్వరావుపేటజూలై 30(వుదయం ప్రతినిధి): గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధికై ప్రాథమిక దశ నుండే విద్యార్థులు నిష్ణాతులు అయ్యేలా గిరిజన సంక్షేమ ద్వారా అనేక రకాలైన సంస్కరణలు చేపట్టి గిరిజన విద్యార్థులను వారు అనుకున్నది సాధించే వరకు అహర్నిశలు పాటుపడేలా తోడ్పాటు అందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు అశ్వరావు పేట మండలం కొండ తోగు గ్రామంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణతో కలిసి అంగన్వాడి పాఠశాలలో తాత్కాలికంగా జిపిఎస్ పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజన పిల్లలందరూ ధనవంతులైన కానీ, మధ్యతరగతి వారైనా కానీ, పేదవారిగా పుట్టిన మంచిగా చదువుకుంటేనే ఖచ్చితమైన ఉన్నత స్థానాన్ని పొందుతారని, చదువుకున్న విలువ అదని, గిరిజనుల పిల్లలను గుర్తించాం కాబట్టి ఐటీడీఏ తరఫున విద్యకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, స్కూల్స్ లేని చోట స్కూల్స్ కట్టించడానికి ప్రయత్నిస్తున్నామని, స్కూల్స్ ఉన్నచోట టీచర్లు తక్కువ ఉండి పిల్లలు ఎక్కువగా ఉంటే టీచర్లను సర్దుబాటు చేస్తున్నామని, పాఠశాలలకు వచ్చే గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను మజ్జిగ అర్థం చేసుకొని చదువుకోవాలని, పాఠాలను బట్టి పట్టి చదువుకునే పద్ధతిని మానుకోవాలని, గిరిజన పిల్లలు నేర్చుకునేది అర్థం చేసుకోవడానికి చిన్నపిల్లలకు ఉద్దీపకం, పెద్దవారికి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న అన్ని పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కొండతోగు గ్రామంలో దాదాపు 25 మంది గిరిజన పిల్లలు ఎంపీపీ స్కూలుకు వెళ్లి చదువుతున్నట్లు తెలిసిందని, కానీ ఆ పాఠశాల చాలా దూరంగా అడవి మార్గాన నడిచి వెళ్లి వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని, వర్షాకాలంలో ఆ వాగు పొంగడం వలన పిల్లలకు ఏదైనా ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని గ్రామస్తులు తెలపడంతో, తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తనకు చరవాణి ద్వారా తెలపడంతో కొండతోగు గ్రామములో 23 మంది పిల్లలు ఉన్నందున వారికి విద్య వారి ఊరిలోనే ఇవ్వాలనే ఉద్దేశంతో తాత్కాలికంగా అంగన్వాడీ బిల్డింగులు ప్రారంభిస్తున్నామని, దానికి ఏమైనా చిన్న చిన్న మరమత్తులో ఉంటే త్వరితగతిన చేయిస్తామని అన్నారు. అనంతరం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ కొండతోగు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఈ గ్రామంలోని చిన్నారులు అడవి మార్గాన వాగు దాటి ఎంపీపీ పాఠశాలలో చదువుతున్నారని నా దృష్టికి రావడంతో ఐటీడీఏ పీవోను సంప్రదించడం జరిగిందని, కొత్త బిల్డింగ్ కట్టే వరకు ప్రస్తుతం ఈ పాఠశాలను అంగన్వాడీ సెంటర్లో ఏర్పాటు చేశామని పిల్లల యొక్క తల్లిదండ్రులు తప్పనిసరిగా మీ పిల్లలను ఈ పాఠశాలలకు పంపి బాగా చదివించుకొని వృద్ధిలోకి తెచ్చుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉద్దీపకం వర్క్ బుక్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సి ఎం ఓ రమేష్, ఏ టి డి ఓ చంద్రమోహన్,మరియు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి : బిజెపి



బెల్లంపల్లి, జలై30 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ బలహీన వర్గాలకు సంబంధించిన పేద రైతులు గత 10 సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకోంటూ జీవనోపాది పొందుతున్న రైతులకు పోడు పట్టాలు ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, పోడు భూముల రైతులు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా భూమిని ఆధారంగా చేసుకుని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పలు రకాల చట్టాలను తీసుకొస్తున్నప్పటికీ కిందిస్థాయిలో పేద రైతులకు న్యాయం జరగడం లేదని పోడు భూముల విషయంలో పట్టాలిస్తానని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వకపోవడం రైతులను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి పోడు భూములు సాగు చేసుకుంటున్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని అధికారులను కోరారు. లేనియెడల రైతులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో రైతులకు పట్టాలు వచ్చేంతవరకు పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు జిల్లా సీనియర్ నాయకులు రామగౌని మహీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, దుర్గ చరణ్,బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్,బూత్ అధ్యక్షులు అరికెల శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



జన్నారం,జూలై 30(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం రోజున ఆయన జన్నారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో గల రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డీటీ రామ్మోహన్,ఆర్ ఐ లు భానుచందర్, గంగరాజా పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ కూచన్ పల్లిలో పీఎం శ్రీ పథకం కింద రూ. 22 లక్షలు

నర్సాపూర్, జూలై 31(వుదయం ప్రతినిధి): హవేలీఘనాపూర్ మండలం కూచన్‌పల్లిలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అభివృద్ధికి పీఎం శ్రీ పథకం కింద రూ.22 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

ములుగు, జూలై 30(వుదయం ప్రతినిధి):హన్మకొండ కాకతీయ జులాజికల్ పార్క్ అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. మయూరి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ, జనగామ జిల్లాల ఇన్ ఛార్జ్ అటవీశాఖ అధికారి అగర్వాల్ హాజరయ్యారు. పులులు సంఖ్య అంతరించిపోతోందని, వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

మెదక్, జూలై 31(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సదశివపేట్ మండలం బుధవారం 65వ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తుతెలియని కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సదాశివపేట పట్టణ పరిధిలోని మద్దికుంట చౌరస్తా వద్ద చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజానాన్ని పెంపొందించుకొనుటకు విద్యార్థులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రిన్స్ పల్ ను ఆదేశించారు.



మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. జూలై 30(ప్రుదయం ప్రతినిధి): కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ పుస్తకాలను అందించారా లేదా అని ఆరా తీసారు, అలాగే హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న విద్య బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్థలు చదువుకున్నారు. ఇంటర్, 10వ తరగతిలో గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కళాశాల సిబ్బందిని ఆదేశించారు. సమస్యలు ఎమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ప్రశ్నించగా, పరిసర ప్రాంతాల్లో లైట్స్ లేవని, తద్వారా విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా, లైట్లను తక్షణమే ఏర్పాటు చేయాలని , అలాగే, పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. విద్యార్థులకు మారుతున్న టెక్నాలజీని అవగాహన కల్పిస్తూ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించాలని సంబందిత భోధన సిబ్బందికి సూచించారు. తదనుగుణంగా కంప్యూటర్లను సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం తరగతి గదులను అయన పరిశీలిస్తూ, 10వ, తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ గణిత శాస్త్రాన్ని భోదిస్తూ, విద్యార్థుల యొక్క పరిజానాన్ని పరిశీలించడానికి విద్యార్థలతోనే బ్లాక్ బోర్డు పై లెక్కలు యొుక్క సమాదానాలను చేయించారు. వారితో మాట్లాడుతూ అన్ని సబెక్టులలో పట్టు సాధింస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చనని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. తదుపరి వంటగదిని సందర్శించి నాణ్యతతో కూడిన పరిశుభ్రంగా ఆహార పదార్థలను తయారు చేయాలని వంట చేసి వాళ్ళకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్థలను విద్యార్థులు సక్రమంగా తినేవిధంగా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు

ఫెర్టిలైజర్ షాపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ...

అనంతరం కీసర లోని ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ షాపును ఆయన పరిశీలిస్తూ, స్టాక్ రిజిష్టర్‌ను ప్రకారము ఎంత ఓకే కదా ఎరువులు, క్రిమిసహాకార మందులు కంపెనీల వారిగా ఎంత నిల్వ ఉన్నదని కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా ఎరువులు ఎక్కడ నుండి సరఫరా అవుతాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



వ్యవసాయ అధికారులు, షాపు సిబ్బందితో మాట్లాడుతూ యూరియానే రైతులు అధిక మొత్తంలో వినియోగిస్తున్నందున, ఇతర ఎరువుల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన లేనందున దానికి అనుగుణంగా రైతులందరికి ఎరువులు, పురుగుమందులు వినియోగించడం పై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే నకిలీ మందులు, ఎరువులు విక్రయించకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి, జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్,
ప్రిన్సిపల్ టి. మహాలక్ష్మీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, వ్యవసాయ శాఖ అధికారి మధవి, తదితరులు పాల్గొన్నారు.



## ఉకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ

రాయపర్తి జులై 30 (ప్రుదయం ప్రతినిధి):మండలంలోని ఊకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవా తరుణి స్వచ్ఛంద సంస్థ వారు పాఠశాలకు బీరువాను బుదారపు పద్మ శ్రీనివాస్ దంపతుల కుమారులు వంశీకృష్ణ వరుణ్ జన్మదినం సందర్భంగా బహూకరించారు. జి బాబురావు జన్మదినం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అట్లాస్ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ వెన్నంపల్లి శ్రీనివాస్ , లయన్స్ క్లబ్ వేలూరు శారద, తుమ్మూరు శ్రీదేవి



రెడ్డి, కూన పద్మావతి, వేముల మంజుల, సాదుల అరుణ, ఉమాదేవి, సులోచన, అనురాధ ,సంధ్య, వరలక్ష్మి పాల్గొన్నారు ,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సేవ చేసే గుణం అందరికీ ఉండదు అతికొద్దిమందికి మాత్రమే ఉంటుందని, లైన్స్ క్లబ్ సేవాతరుని తొర్రూర్ వారికి ఎంఈఓ ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సంకూరి రాజు, సంధ్య, యాకయ్య ,రామ్మూర్తి ,విజయ కుమారి పాల్గొన్నారు.

## వన్య ప్రాణులను కాపాడుకోవాలి





జన్నారం, జూలై 29(ప్రుదయం విలేకరి) అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవాలని జన్నారం,ఇందనపల్లి ఎఫ్ఆర్ఓ లు సుష్మారావు, శ్రీధరాచారి లు అన్నారు.
అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులను అందజేశారు.
అడవులు, వన్యప్రాణులు ఉంటేనే మనిషి మనుగడ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## దీక్షకు మద్దతుగా వంటావార్పు



జన్నారం, జూలై 30(ప్రుదయం విలేకరి) భారీ వాహనాలను జన్నారం మండలం మీదుగా అనుమతించాలని కోరుతూ సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి, బద్రీ నాయక్ లు చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 15 రోజులకు చేరుతుంది. వారు చేస్తున్న దీక్షకు సామాజిక సేవా సమితి,పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వంటావార్పును నిర్వహించి సామూహికంగా భోజనాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అభయారణ్యంలో భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలు, సామాజిక సేవా సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్



దమ్మపేట, జూలై 30(ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో జరిగిన సమావేశంలో దమ్మపేట మండల చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం కమ్మ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు పోతినేని శ్రీరామ వెంకటరావు మాట్లాడుతూ కేటీఆర్ ఐటి శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తూ ఒక కులాన్ని ప్రత్యేకంగా విమర్శించే అధికారం ఆయనకు లేదని ఇలాంటి చర్యలకు పాల్పడటం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని అయినా కానీ ఇలాంటి వ్యాఖ్యలు ద్వారా పార్టీ భ్రష్టు పట్టుపోయిందని అయినా కానీ బుద్ధి రాలేదని తక్షణమే ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ కమ్మ కులానికి క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గడ్డిపాటి సత్యం, సెక్రెటరీ పెనకలపాటి కృష్ణయ్య, ట్రెజరర్ యలమాటి కిషోర్ కుమార్, సభ్యులు అల్లాడి అప్పారావు, బొల్లా మోహన్ రావు, కూకలకుంట మాధవరావు, పెని కలపాటి హరినాథ్, ఎల్లప్పుడూ కిషోర్, కొంక శ్రీనివాసరావు, తూ మాటి మల్లేశ్వరరావు, మల్లంపల్లి కృష్ణారావు, పారుపల్లి భద్రం, తదితరులు పాల్గొన్నారు

## అలుపెరగని అపరసంజీవని 20 వసంతాలు పూర్తి

- ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన 108
- విపత్తు,ఆపద ఏదైనా క్షణాల్లో 108 అంబులెన్స్ సేవలు
- విరామ మెరుగని సేవలతో
- ప్రజల మన్ననలు
- ఆపదలో ఉన్న వారికి అపర సంజీవనిగా 108

**కొవిడ్ లోనూ అత్యవసర సేవల్లో అగ్రగామిగా 108 సేవలు**
**ఆసుపత్రి స్థాయికి సమానంగా 108 అంబులెన్స్ వైద్య సేవలు**
**అత్యవసర పరిస్థితిలో గోల్డెన్ అవర్ లో ప్రాథమిక చికిత్స**
**24/7 అత్యవసర సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్న 108**
**సుశిక్షితులైన పారామెడికల్ సిబ్బందితో వైద్య సేవలు**



**కరీంనగర్,జూలై 30(ప్రుదయం ప్రతినిధి):**
ఆపదలో ఉన్నామంటే నేనున్నానంటూ ఆపద్బాంధవుడిలా అపర సంజీవనిలా కాపాడే 108 వాహనం గురించి తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ప్రపంచాన్ని వనికించిన కొవిడ్ వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా 108 సిబ్బంది విరామం ఎరుగక కుటుంబాలను వదిలి ఫ్రంట్ లైన్ వారియర్ గా ప్రజలకు సేవలు అందించారు. ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా 108 అంబులెన్స్ ల ద్వారా సిబ్బంది ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించిన ఘనత 108 కే దక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు తెలిసిన నంబర్ 108,ఆగస్టు 15, 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి సీఎం వైఎస్ఆర్ 108 అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. అప్పటినుండి ఇప్పటివరకు కాలానికి అనుగుణంగా వైద్య సేవల్లో నిరంతర మార్పులు, టెక్నాలజీని అందిపుచ్చుకుని ఎంతోమంది క్షతగాత్రులను, గర్భిణీ స్త్రీలను ఎన్నో అత్యవసర పరిస్థితిలో రోగులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాపాయం నుండి కాపాడిన ఘనత 108 అంబులెన్స్ లకే దక్కుతుంది.

**108 అంబులెన్స్ లో అత్యాధునిక వైద్య పరికరాలు**

108 అంబులెన్స్ లో ప్రాథమిక చికిత్స అందించడమే కాకుండా రోజురోజుకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ద్వారా అంబులెన్స్ లో బిపి ఆక్సిజన్ శాతం గుండె వేగం కొట్టుకునే విధానాన్ని ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ద్వారా నమోదు చేసే పరికరం, హృదయ సంబంధిత వ్యాధులకు సంబంధించి ఏఈడి, మధుమేహ రోగులకు సంబంధించి గ్లూకోమీటర్, ఆక్సిజన్ సదుపాయం, రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులైన వారికి ప్రత్యేక ఫ్రాక్చర్, స్ప్లింట్స్, పురుగుల మందు సేవించిన వారికి వారికి సెక్షన్ ఆపరేటర్, లారెన్జో స్కోప్, అంబు బ్యాగ్ లు, వంటి సదుపాయాలతో పాటు అత్యవసర ఔషధాలతో రోగికి గోల్డెన్ అవర్ లో అందాల్సిన ప్రాథమిక వైద్య చికిత్స ను సుశిక్షితులైన వైద్య సిబ్బంది చేత అంబులెన్స్ లో అందించబడి రోగి ప్రాణాపాయ స్థితి నుంచి సిబ్బంది కాపాడుతారు.

**కరీంనగర్ జిల్లా లో అంబులెన్సు సేవలు**

జిల్లా వ్యాప్తంగా మొత్తం 16మండలాలకు గాను15 అంబులెన్స్ లు సేవలందిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా(2011జనాభా లెక్కల ప్రకారం) 11,79,303 జనాభా ఉండగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 4 అంబులెన్స్ లు, మాతా శిశు రక్షణే ధ్యేయంగా నియోనేటల్ కేర్ అంబులెన్స్ ప్రత్యేక సేవలు అందిస్తున్నాయి. కరీంనగర్ జిల్లా లో ఏప్రిల్ మాసం లో 1606, మే నెలలో 1940, జూన్ లో 1972 జూలై నెల లో నేటి వరకు 1527 అత్యవస సేవలు అందిస్తూ క్షత గాత్రులకు సేవలు అందించాయి. వీరిలో రోడ్డు ప్రమాదాల క్షత గాత్రులు ప్రసూతి సేవలు,శ్వాస, హృదయ సంబంధిత సేవలు ఉన్నాయి.

**అత్యాధునిక టెక్నాలజీ తో మరింత వేగంగా సేవలు**

108 అంబులెన్స్ లో జిపిఎస్ ఆధారిత వ్యవస్థ ద్వారా క్షతగాత్రునికి అవసరమైన సర్వీసును మరింత వేగంగా అందిస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరం అనుకునేవారు 108 కి కాల్ చేయగానే జీపీఎస్ వ్యవస్థ ద్వారా సంభందిత జిల్లా లోని దగ్గరలో ఉన్న అంబులెన్స్ కు కేసును కేటాయిస్తారు. అంబులెన్సు లో ఉండే ట్యాబ్ ద్వారా బజర్ సౌండ్ రాగానే 30 సెకండ్ల లో అంబులెన్స్ ను సిబ్బంది స్టార్ట్ అవుతారు. ఘటన స్థలానికి సిబ్బంది చేరుకునే సమయం దాదాపుగా పట్టణ ప్రాంతాల్లో 9.44 సెకన్లు, గ్రామీణ ప్రాంతాల్లో 12.22 సెకన్ల లో చేరుకుంటుంది. అధునాతన వ్యవస్థ ద్వారా సంఘటన స్థలానికి దగ్గరలో ఉన్న అంబులెన్స్ కు ఆటోమేటిగ్గా కేసు నమోదు అవుతుందని అన్నారు.

**108 సేవలపై ప్రజల హర్షాతిరేకాలు**

గర్భిణీలకు సాధారణ ప్రసవం చేస్తూ, రోడ్డు ప్రమాదాలు గాయపడిన క్షతగాత్రులను ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రులకు చేర్చడం ఏ అత్యవసర సేవలైన ఆపత్కాలంలో ఆపద్బాంధవునిల అపర సంజీవినిలా సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్ సేవలను ప్రజలు హర్షిస్తున్నారు.

**108 విజయంలో సిబ్బంది పాత్రే కీలకం:కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్**



108 అంబులెన్స్ లు 20 వసంతాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం సిబ్బంది అందించే సేవలతోనే సాధ్యం కోవిడ్ వంటి పరిస్థితుల్లో ప్రాణాలు పణంగా పెట్టి 108 వైద్య సిబ్బంది సేవలు అందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక టెక్నాలజీ తో బాధితులకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ ప్రాణాపాయ స్థితి నుండి 108 సిబ్బంది రక్షిస్తున్నారు.

**108 సేవల్లో జిల్లా ప్రథమం: జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్**



ఆపద ఏదైనా క్షణాల్లో ఘటనా స్థలి కి సిబ్బందికి చేరుకొని 108 సేవలు అందించడంలో 108 సిబ్బంది కీలకం,108 సేవలతో 20 ఏళ్లుగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తూ కరీంనగర్ జిల్లా ను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపాయి.

## నేడు కాన్ కుర్తికి ఎమ్మెల్సీ కవిత రాక



నారాయణపేట జూలై 30(ప్రుదయం ప్రతినిధి) నారాయణ పేట్ – కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా అక్రమ భూసేకరణ చేసి భూములు కోల్పోయిన రైతులను కలిసేందుకు బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ కవిత కాన్ కుర్తి గ్రామానికి రానున్నట్లు బాపనపల్లి మాజీ సర్పంచ్ గవినోల శ్రీనివాన్ తెలిపారు. కానుకుర్తి రిజర్వాయర్ లో దాదాపు 800 ఎకరాలు భూములు పోతున్నాయి,మొత్తం ప్రాజెక్ట్ లో 1957 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులు ఉన్నారు. వారందరరికి ప్రభుత్వం మెరుగైన నష్ట పరిహారం ఇవ్వాలని వారికీ మద్దతుగా బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాను కుర్తీ గ్రామానికి వస్తున్నట్లు గవినోల శ్రీనివాస్ తెలిపారు. కాగా భూనిర్వాసితులు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## కోటకొండ పిహెచ్ సీ నితనిఖీ చేసిన కలెక్టటం

నారాయణపేట జూలై 30(ప్రుదయం ప్రతినిధి)నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ చాలా తక్కువ ఉండటం గమనించిన కలెక్టర్ అక్కడి డాక్టర్ ను వివరణ కోరారు. అలాగే ఎన్ సీ డీ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ డీ డీ ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. దాదాపు 6 వేలకు పైగా జనాభా కలిగిన ప్రాంతంలో గత మార్చి, ఏప్రిల్ నెలలో ఒక్క డెలివరీ కాలేదని రిజిస్టర్ ను చూసి తెలుసుకున్నారు. ఈ డీ డీ అప్ డేట్ లేకపోవడం, జూలై నెలలో కేవలం రెండు డెలివరీలు మాత్రమే జరిగాయని తెలిసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం చేసుకునేలా మహిళలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. పీ హెచ్ సీ పరిధిలోని 10 సబ్ సెంటర్ల కు గాను 16 మంది డాక్టర్లు ఉన్నా ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎందుకు విజిట్ చేయడం లేదని డాక్టర్ ను ఆమె ప్రశ్నించారు. ఏ ఎన్ సీ,



టీబీ, ఎన్ సీ డీ కార్యక్రమాల తీరు సక్రమంగా లేదన్నారు. పీ హెచ్ సీ పరిధిలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయని ఆరా తీసిన కలెక్టర్ ప్రతీ గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లు ఇస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. టాబ్లెట్లు నిల్వ ఉన్నా ఎందుకు ఇవ్వడం లేదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ఆస్పత్రి రిజిస్టర్లు అందుబాటులో లేకపోవడం పై వైద్య సిబ్బందిని నిలదీశారు. సూపర్ వైజర్ కు ఫోన్ చేసి బీరువాలో ఉన్న రిజిస్టర్లను తీసుకోవడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ప్రతీది సూపర్ వైజర్ పై ఆధార పడితే ఎలాగని ప్రశ్నించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. గవద బిళ్ళల రుగ్మత తో బాధ పడుతున్న ఓ చిన్న పిల్లాడిని చూసిన కలెక్టర్ వెంటనే ఆ పిల్లాడికి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ను ఆదేశించారు. వ్యాక్సిన్ల ను కిట్లల్లో పెట్టడం చూసిన కలెక్టర్ ఐ ఎల్ ఎఫ్ మిషన్ లేదా అని డాక్టర్ ను ప్రశ్నించగా షాట్ సర్క్యూట్ వల్ల మిషన్ చెడిపోయిందని వైద్య సిబ్బంది సమాధానం ఇవ్వడంతో మరీ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని ప్రశ్నించారు. పనితీరు మార్చుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కోటకొండ గ్రామంలోని బ్రాహ్మణ వాడలో శీలం రాజేశ్వరి అనే లబ్ధిదారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని? ప్రస్తుతం ఎన్ని పునాది, లెంటల్, స్లాబ్ స్థాయిలో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే గ్రామానికి మొత్తం 31 ఇండ్లు మొదటి విడతలో మంజూరు కాగా, 28 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, వివిధ కారణాలతో మిగతా ఇండ్లు ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు బేస్ మెంట్ లెవల్ ను పూర్తి చేసుకుంటేనే డబ్బులు ఖాతాలో జమ అవుతాయని ఆమె తెలిపారు.

# సొంత ఖర్చులతో కెనాల్ కాలువ మరమ్మతులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




పెద్దవంగర, జులై 30 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తమ సొంత ఖర్చులతో కెనాల్ కాల్వ మరమ్మత్తులు ప్రారంభించారు. మండలంలోని వద్దెకొత్తపల్లి గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి బుధవారం పర్యటించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గత పాలకులు పదేళ్ళలో ఏనాడూ కెనాల్ కాలువల మరమ్మతులు చేపట్టలేదని అన్నారు. కాలువల్లో చెట్లు పెరిగిపోయి, కొన్నిచోట్ల కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి పూడిక నిండి నీటి సరఫరాకు ఆటంకంగా మారిందన్నారు. ఈ సమస్యను గుర్తించి, ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారు. రైతుల ఇబ్బందులను గమనించి వెంటనే తన సొంత ఖర్చులతో కెనాల్ కాలువ మరమ్మత్తు పనులను చేపట్టామని తెలిపారు. రైతులకు సాగునీరు కష్టాలు లేకుండా చూస్తానని పేర్కొన్నారు. గోదావరి జలాలతో నియోజకవర్గంలోని రైతులకు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతాంగానికి రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోలు బోనస్ వంటి అనేక పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హాయాంలో కనీసం పేద ప్రజలకు రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయరన్నారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, ముత్తినేని శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్స్ బానోత్ గోపాల్, ముత్యాల పూర్ణచందర్, ఇరిగేషన్ శాఖ డీఈ పూర్ణచందర్, ఏఈ రమ్య, కాంగ్రెస్ మండల నాయకులు పొడిశెట్టి సైదులు, రంగు మురళి, బానోత్ సీతారాం, దాసరి శ్రీనివాస్, ఓరిగంటి సతీష్, బండారి వెంకన్న, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, జాటోత్ వెంకన్న, డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, బీసు హరికృష్ణ, ఆవుల మహేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి, గద్దల ఉప్పలయ్య, జాటోత్ వెంకన్న, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, రమేష్, యాకయ్య, మల్లేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో మొదటిసారి అట్లీస్ వీసా సేల్ ప్రారంభం

**– ప్రముఖ దేశాల వీసాలు కేవలం రూ.1 తోనే**
**– 'అట్లీస్ వన్ వే అవుట్' పేరుతో ఆగస్టు 4, 5 తేదీల్లో అందుబాటులో..**

హైదరాబాద్,జూలై 30(వుదయం పతినిధి): భారతీయ ప్రయాణీకుల కోసం అట్లీస్ ప్రత్యేక వీసా సేల్ ప్రారంభించింది. ప్రముఖ దేశాల వీసాలకు కేవలం రూ.1 తోనే దరఖాస్తు చేసుకోవచ్చు. 'అట్లీస్ వన్ వే అవుట్' పేరుతో ఆగస్టు 4, 5వ తేదీల్లో అట్లీస్ అధికార వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా అట్లీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహక్ నహ్తా మాట్లాడుతూ ఈ రెండు రోజుల సేల్‌లో భారతీయులు యూఏఈ, యూకే, వియత్నాం, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, హాంకాంగ్ తదితర దేశాలకు కేవలం రూ.ఒక్క రూపాయితో వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. యునైటెడ్ స్టేట్స్ లాంటి కొన్ని దేశాలకు అవసరమైన ఇన్‌పర్సన్ అపాయింట్‌మెంట్ బుకింగ్‌లు కూడా రూపాయికే లభించనున్నాయని పేర్కొన్నారు.




యూరోపియన్ కమిషన్, కాండే నాస్ట్ ట్రావెలర్ నివేదిక ప్రకారం.. భారతీయులు 2024లో రూ. 664 కోట్లకు పైగా నాన్-రిఫండబుల్ వీసా ఫీజుల రూపంలో కోల్పోయారన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా అట్లీస్ ఈ ప్రత్యేకమైన వీసా సేల్ ప్రారంభించిందన్నారు. అతి తక్కువ ధరకు వీసాలు పొందే అవకాశం ఈ సేల్ ద్వారా కలుగుతోందన్నారు. గత 60 రోజుల వ్యవధిలో అట్లీస్ వేదికపై వివిధ దేశాల కోసం సెర్చ్‌లో స్పష్టమైన వృద్ధి కనిపించిందన్నారు. వియత్నాం, ఇండోనేసియా, జార్జియా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వంటి గమ్యస్థానాలపై గణనీయంగా పెరిగిందన్నారు. గత కాలంతో పోలిస్తే ఈ వృద్ధి 18 నుంచి 44 శాతం వరకు ఉందన్నారు. ఈ వృద్ధికి ప్రధానంగా టైర్ 1, టైర్ 2 నగరాల వినియోగదారులే కారణమన్నారు. ముఖ్యంగా జెన్ జెడ్, అంతకుముందు తరంలో ఈ ఉత్సాహం అధికంగా కనిపిస్తుందన్నారు. మొదటిసారి విదేశీ ప్రయాణానికి సిద్ధమవుతున్న వ్యక్తులే అధికమన్నారు. అంతర్జాతీయ పర్యటనలపై పెరుగుతున్న ఆసక్తి, ఆత్మవిశ్వాసానికి ఇది ప్రతీక అన్నారు. భారతీయ ప్రయాణికుల్లో ఎక్కువగా ప్రజాదరణ పొందిన దేశాలు యూఏఈ, యూకే కావడంతో ఆ వీసాలపై అత్యధిక డిమాండ్ ఉందన్నారు. ఈ ఒక్క రూపాయి వీసా సేల్ ద్వారా మరింత మంది ప్రయాణికులను కొత్త దేశాలను పర్యటించాలన్న ఉత్సాహాన్ని కలగ చేయడం మా లక్ష్యమన్నారు. వీసా ఖర్చుల వల్ల ఎవరూ వెనుకంజ వేయకూడదన్నారు.

# మీనాక్షి నటరాజన్ ను కలిసిన పింగిలి వెంకటరమణ నరసింహ రెడ్డి

**– హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించిన హనుమకొండ జిల్లా రైతు అధ్యక్షులు**



హనుమకొండ, జూలై 30(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామానికి చెందిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితుడై NSUI విద్యార్థి విభాగంలో పనిచేస్తూ ఎన్నో విద్యార్థి ఉద్యమాలు పాల్గొని అంచలంచలుగా ఎదుగుతూ విద్యార్థి విభాగం నుండి యువజన నాయకుడిగా ఎదిగి యువజన విభాగం నుండి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఒడి దోడుగులు ఉన్న కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటూ 35 సంవత్సరాలు నుండి పనిచేస్తూ వారి కుటుంబం అంతా రైతు కుటుంబం కాబట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తూనే 2012లో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు రాష్ట్ర విభజన తర్వాత హనుమకొండ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మన్ననలు పొందుతూ రైతు సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తూ 35 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటాలు చేస్తూనే వస్తున్నాడు ఈ సందర్భంగా హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ వర్ధన్నపేట శాసనసభ్యుడు కె ఆర్ నాగరాజు తో కలిసి తన బయోడేటా అందజేశారు మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించి తప్పకుండా నీ బయోడేటా పరిశీలిస్తానని తెలియజేశారని పింగిలి వెంకటరమణ నరసింహారెడ్డి తెలిపారు

# ప్రాజెక్ట్ అధికారి ఆకస్మిక పర్యటన పాఠశాలలో వనమహోత్సవం




దమ్మపేట, జూలై 30(వుదయం ప్రతినిధి): గిరిజన అభివృద్ధి శాఖ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ , జూలై 30, 2025న ఏ.జి.హెచ్.ఎస్, దుర్గం గొల్లగూడెం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2:50 గంటల వరకు పాఠశాలలో గడిపారు.ఈ సందర్శనలో భాగంగా, ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కిచెన్, డార్మిటరీ, తరగతి గదులు, శుభ్రత పరిస్థితులు మొదలైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో స్వయంగా సంభాషించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల నైతిక విలువలు, ఉత్సాహం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల మంచి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వయంగా మామిడి మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. "పచ్చదనం ఉన్న ప్రపంచమే భవిష్యత్ తరాల జీవనదారి" అనే సందేశాన్ని అందిస్తూ, విద్యార్థులను మొక్కలు నాటే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి మణెమ్మ , ఏటీడీవో శ్రీ చంద్రమోహన్ , ఏ సీఎం వో శ్రీ కె. రమేశ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



గంగారం జులై 30 (వుదయం ప్రతినిధి)గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలో స్థానిక ఎన్నికల సమావేశంను బీజేపీ మండల అధ్యక్షుడు సువర్ణపాక నరేందర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రానున్న స్థానిక ఎన్నికలలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలు బీజేపీ అభ్యర్థుల ఎంపిక గురించి, మండల ప్రజా సమస్యల గురించి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజు నాయక్ చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలొ రానుందని అందుకు తగ్గట్టుగా ప్రతీ ఒక్కరూ గ్రామ,బూత్ స్థాయిలో ఎన్నికలలో బీజేపీ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ క్యార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్ టి మోర్చ అధికార ప్రతినిధి స్వరూప, మండల ఇంచార్జీ బోడ. నవీన్ నాయక్, బోనాల. ప్రవీణ్ చారి, ములుగు నియోజకవర్గం సోషియల్ మీడియా కన్వీనర్ దిలీప్ చంద్ర జాడి , మండల అధ్యక్షుడు సువర్ణపాక నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి సౌజన్య, పెనక తిరుమల రావు, మాజీ అధ్యక్షుడు జనగాం.వెంకన్న, సీనియర్ నాయకులు పూజారి రవి, మండల వైస్ ప్రెసిడెంట్ మొక్కల్ల. సమ్మన్న, బీజేవైఎం అధ్యకుడు కొండూరు సంతోష్ కుమార్, గ్రామ బూత్ అధ్యక్షుల ఉమాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

**బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల యాజమాన్యం సహకారంతో ప్రజలకు సేవా కార్యక్రమాలు**
**గ్రామీణ పేద ప్రజలకు సేవలు అందించడమే ట్రస్టు లక్ష్యం: అధినేత పాషా జునైద్**



భద్రాద్రి కొత్తగూడెం జులై 30 (వుదయం ప్రతినిధి)బుధరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్స్ సహకారంతో రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ ఈ కార్యక్రమం 15-06-25 రోజున ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు 18 మంది వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షతోపాటు ఈసీజీ, బొక్కల అరుగుదల సంబంధించిన పరీక్షలు జనరల్ పరీక్షలు చేయడం జరిగింది . ఈ మెడికల్ క్యాంపులో బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగానే రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకి మరింత సేవను అందించడం పట్ల గ్రామ ప్రజలు ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని పెద్దలు ఎన్నడో చెప్పారని, ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్లు చేయించడం గర్వించదగ్గ విషయమని బుధరావుపేట గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి సహకరించిన బ్రిలియంట్ గ్రామర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యానికి అలాగే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలు అందించిన రాజ్ మహమ్మద్ జాంబి మెమోరియల్ ట్రస్ట్ అధినేత పాషా జునైద్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్




జన్నారం,జూలై 30(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.బుధవారం రోజున ఆయన జన్నారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం మండలంలోని మోర్రిగూడ గ్రామంలో గల రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డీటీ రామ్మోహన్,ఆర్ ఐ లు భానుచందర్, గంగరాజా పాల్గొన్నారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. తప్పిన పెను ప్రమాదం

జహీరాబాద్, జూలై 31(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు ప్రక్కన గుంతలోకి దూసుకెళ్లింది. బుధవారం ఉదయం సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మండలంలోని మక్తక్యాసారం గ్రామానికి వెళ్లి ప్రయాణికులతో తిరిగి వస్తుండగా పెద్దలోడి గ్రామ శివారులో అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు సురక్షితంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

**– అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అనిల్ కుమార్**



పెద్దవంగర, జులై 30 (వుదయం ప్రతినిధి):రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. అనిల్ కుమార్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం సందర్శించి, భూ భారతి, రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను తహశీల్దార్ వీరగంటి మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవిన్యూ దరఖాస్తులను వెంటవెంటనే క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. రెవిన్యూ సదస్సుల ద్వారా మండలంలో వచ్చిన 1029 దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ త్వరితగతిన వాటిని పరిష్కరించాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్, రెవిన్యూ సిబ్బంది మధు, పాషా, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో ఘనంగా టీజీవీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డి,జూలై 31(వుదయం ప్రతినిధి): బిక్కనూర్లో బుధవారం టీజీవీబీ ఆధ్వర్యంలో 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీజీవీపీ జెండాను మండల అధ్యక్షులు భరత్ రాజ్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అభ్యుదయ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ అవిర్భవించిన సంఘం టీజీవీబీ అన్నారు. ఈ 13ఏళ్ళ కాలంలో టీజీవీబీ న్యాయం కోసం, విద్యా రంగ అభివృద్ధి కోసం తిరుగులేని పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిజీవీపీ సభ్యులు హాజరయ్యారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

బాన్సువాడ, జూలై 31(వుదయం ప్రతినిధి): బాన్సువాడ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నాలుగవ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి పద్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఐ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దుబాస్ రాములు, దశరథ్, శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కామారెడ్డి, జూలై 31(వుదయం ప్రతినిధి):కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు పట్నం రమేష్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్, ఓంకార్, ఓం ప్రకాష్, నర్సింలు, నక్క శ్రీనివాస్, వడియార్ కిరణ్, ప్రేమ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోర్డులు రోడ్ల పైకి వస్తే కేసులు నమోదు

బోధన్, జూలై 31(వుదయం ప్రతినిధి): బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ హెచ్చరిస్తూ, ఫుట్‌పాత్‌లపై లేదా రోడ్డుపక్కన వ్యాపార ప్రకటనల బోర్డులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా బోధన్ పట్టణ ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాలు, హొటళ్లు, మెడికల్ షాపులు తమ బోర్డులు వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది కలిగించకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఆత్మీయ కుటుంబాలను పరామర్శించిన వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ, జూలై 31(వుదయం ప్రతినిధి):బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం వేల్పూర్ మండల కేంద్రంలో పలు ఆత్మీయ కుటుంబాలను పరామర్శించారు. సిద్దాపూర్ బాలయ్య మరణంతో నివాళు లర్పించి, చెత్త మహేష్ తల్లి, టీఆర్ఎస్ కార్యకర్త చాకలి ప్రవీణ్ తాత మరణంతో వారి కుటుంబాలను పరామర్శించారు. అన్ని మండలాల్లో ఇదే విధంగా పరామర్శలు చేస్తున్నారు.



# బిజినెస్





## ఓలా-ఉబర్‌లకు ఎదురుదెబ్బ.. ఆ ప్రభుత్వం కొత్త ట్యాక్సీ సేవ యాప్

ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా), కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. మహారాష్ట్ర ప్రభుత్వం త్వరలో తన సొంత యాప్ ఆధారిత టాక్సీ సేవను ప్రారంభించబోతోంది. ఓలా, ఉబర్ వంటి పెద్ద కంపెనీల ఏకపక్షాన్ని అంతం చేయడమే దీని లక్ష్యం. ఈ కొత్త సేవలో టాక్సీలు, ఆటో రిక్షాలు, బైక్ టాక్సీలు ఉంటాయి. ఓలా-ఉబర్, ఇతర ప్రైవేట్ కంపెనీల కంటే ఈ సేవ చౌకగా ఉంటుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని రవాణా మంత్రి అన్నారు. ఈ యాప్ పేరును నిర్ణయించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. జై మహారాష్ట్ర, మహా-రైడ్, మహా-యాత్రి, మహా-గో వంటి కొన్ని పేర్లు షార్ట్‌లిస్ట్ చేసింది. వీటిలో తుది పేరును ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సంయుక్తంగా నిర్ణయిస్తారు. మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నాలజీ (మిత్రా),

కొన్ని ప్రైవేట్ టెక్నాలజీ కంపెనీల సహాయంతో ఈ యాప్‌ను తయారు చేస్తున్నట్లు రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ తెలిపారు. ఈ యాప్ తుది సమీక్ష ఆగస్టు 5న మంత్రిత్వ శాఖలో జరుగుతుంది. దీనిలో ఎమ్మెల్యే ప్రవీణ్ డెరేకర్, సాంకేతిక నిపుణులు యాప్ లక్షణాలను తనిఖీ చేస్తారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ యాప్ సేవను ప్రారంభిస్తున్నారు. ఈ పథకం మహారాష్ట్రలోని వేలాది మంది యువతను ఉపాధి కల్పిస్తుందని మంత్రి సర్నాయక్ అన్నారు. హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, ఈ యాప్ సేవలో చేరాలనుకునే నిరుద్యోగ యువతకు ముంబై బ్యాంక్ 10% వడ్డీ రేటుకు కారు రుణాలను అందిస్తుంది. దీనితో పాటు అన్నాసాహెబ్ ఆర్థిక్ వికాస్ మహామండల్, విముక్త జాతి మహామండల్, OBC మహామండల్, MSDC వంటి ప్రభుత్వ సంస్థలు 11% వడ్డీ సబ్సిడీని అందిస్తాయి. దీనివల్ల అర్హత కలిగిన అభ్యర్థులకు ఈ రుణం దాదాపు వడ్డీ లేకుండా ఉంటుంది. ఈ కొత్త యాప్‌లో బైక్ టాక్సీ సేవ కూడా అందుబాటులో ఉంటుంది. రవాణా శాఖ దాని నియమాలు, నిబంధనలను నిర్ణయించే తుది ప్రక్రియలో ఉంది.

## భారత్‌తో ట్రేడ్ డీల్ ఇంకా కుదరలేదు

### ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకపోతే..

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపులో బిజీగా ఉన్నారు. మిత్ర దేశం, శత్రు దేశం అని చూడకుండా అన్ని దేశాలపై సుంఖాలు బాదేస్తున్నారు. దారికి వచ్చారా ఒకే.. లేదంటే కాచుకోండి అంటూ హెచ్చరిస్తున్నారు. ట్రేడ్ డీల్ కుదరకపోతే దబిడి దిబిడి అంటున్నారు ట్రంప్. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపులో బిజీగా ఉన్నారు. మిత్ర దేశం, శత్రు దేశం అని చూడకుండా అన్ని దేశాలపై సుంఖాలు బాదేస్తున్నారు. దారికి వచ్చారా ఒకే.. లేదంటే కాచుకోండి అంటూ హెచ్చరిస్తున్నారు. ట్రేడ్ డీల్ కుదరకపోతే దబిడి దిబిడి అంటున్నారు ట్రంప్. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదన్నారు ట్రంప్. ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకపోతే గరిష్ఠంగా 25 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందన్నారు. 20 నుంచి 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని స్పష్టం చేశారు అమెరికా అధ్యక్షుడు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ తమపై భారీగా సుంకాలు విధించిందని ట్రంప్ ఆక్షేపించారు. ఆగస్టు 1 సుంకాల విడుదల లిస్టులో యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉన్నాయి. EU నుంచి కంపెనీలు కొట్టు కట్టేసి, అమెరికా బాట పట్టేలా వ్యూహం పన్నారు ప్రపంచపు పెద్దన్న. ఇక మన దేశంపై ట్రంప్ బాదుడు తగ్గించడానికి మనవాళ్లు చర్చల మంత్రం పఠిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా కామెంట్స్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే యూరోపియన్ యూనియన్, మెక్సికో ఉత్పత్తులపై 30 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. అక్రమ వలసదారులు, మత్తు పదార్థాలు అమెరికాలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి మెక్సికో ప్రభుత్వం తమకు చక్కగా సహకరిస్తోందని, ఆ దేశానికి రాసిన లేఖలో ట్రంప్ ప్రశంసించారు. యూరోపియన్ యూనియన్‌లో 27 సభ్య దేశాలు ఉన్నాయి. ఈయూ నుంచి వాహన, ఔషధ, వైద్య కంపెనీలు అమెరికాకు తిరిగి వచ్చేలా, వాళ్లపై భారీగా టారిఫ్ వడ్డించారు ట్రంప్. పన్నుల భారం తట్టుకోలేక ఆయా కంపెనీలు అమెరికాలో తమ ఉత్పత్తులను తయారు చేస్తాయని ఈ ఎత్తుగడ పన్నారు ట్రంప్. ఇప్పటిదాకా 24 దేశాలతోపాటు ఈయూపై టారిఫ్‌లను ప్రకటించారు. మరికొన్ని దేశాలపై సుంకాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఏ రెండు దేశాల మధ్యనైనా సరే టారిఫ్‌లు ఒకేరకంగా ఉండాలని ట్రంప్ వాదిస్తున్నారు. ఒక దేశం నుంచి వచ్చే దిగుమతులపై అధికంగా సుంకాలు వసూలు చేస్తూ.. అదే దేశానికి ఎగుమతయ్యే మన ఉత్పత్తులపై సుంకాలు తక్కువగా ఉండాలని కోరుకోవడం న్యాయం కాదంటున్నారు ట్రంప్. ఇక తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై అమెరికా, భారత్ చాలా నెలలుగా పనిచేస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో పూర్తి స్థాయి ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు మార్గం సుగమమవుతుందంటున్నారు. అయితే, పూర్తి స్థాయి ఒప్పందం ఎప్పుడు ఖరారవుతుందో క్లారిటీ లేదు. తాత్కాలిక ఒప్పందం ఖరారైతే, అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాల జాబితాలో ఇండియా చేరుతుంది.

## మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు..



రానున్న రోజుల్లో పండలల సీజన్ మొదలవుతుంది. ఇప్పుడు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో బంగారం ప్రియులు కొనుగోళ్ల విషయంలో ఆలోచనలో పడిపోయారు. బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. ఒక స్వల్పంగా పెరిగితో మరో రోజు అంతకు రెట్టింపుగా పెరుగుతోంది. జూలై 29న ఉదయం 6 గంటల సమయానికి బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారం ధర 99 వేల్లోనే ట్రేడయ్యింది. కానీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి పరిశీలిస్తే భారీగా ఎగబాకింది. బంగారం కొనుగోలు చేసే మహిళలకు గట్టి షాకిచ్చింది. ఇప్పుడు 24 క్యారెట్ల పది గ్రాముల ధరపై ఏకంగా 660 రూపాయలు పెరిగి 1 లక్షా 480 రూపాయల వద్ద కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములపై 600 రూపాయల మేరకు పెరిగి తులం ధర 92,210 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే నేనుందుకు తగ్గాలే అన్నట్లుగా కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా17 వేల రూపాయల వద్ద నమోదైంది. ఇక చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా నగరాల్లో అయితే 1 లక్షా 27 వేల వరకు ఉంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు మరోసారి భారీగా పెరిగాయి. గత కొద్ది రోజులుగా స్వల్పంగా తగ్గిన ఈ పసిడి ధరలు తాజాగా ఊహించని రీతిలో మళ్లీ ఎగబాకాయి.

మార్కెట్‌లో ప్రస్తుతం బంగారం కొనాలంటేనే భయపడిపోతున్నారు. సామాన్యులకు సైతం అందని ద్రాక్షలా మారిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి. పండుగ సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా వినాయక చవితి, దసరా, దీపావళి వంటి ప్రధాన పండుగలకు రానున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు మరింత భగ్గుమనేలా ఉంటాయని చెబుతున్నారు. ఇప్పటికే బంగారం కొనాలంటేనే భారంగా మారిన మహిళలకు.. మున్ముందు గ్రాము కొనాలన్న కూడా కొనలేని పరిస్థితి ఉండే అవకాశం ఉంది. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు వంటి అంశాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే తగ్గినప్పుడు, బంగారం దిగుమతి ఖరీదైనదిగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో విధించిన టారిఫ్ సుంకాలు ఆగస్టు 1 నుంచి మళ్లీ అమల్లోకి రానున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆస్తిగా పరిగణిస్తున్నారు.

## ఐటి పరిశ్రమలో ఇక కోతలే..!



భారత ఐటి రంగంలో మరిన్ని ఉద్వాసనలు చోటు చేసుకోనున్నాయని ఐటి సేవల కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే నాస్కామ్ అంచనా వేసింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమలో పెను మార్పులు వస్తున్నాయని పేర్కొంది. ఈ దశలో రాబోయే నెలల్లో మరిన్ని ఉద్యోగ కోతలు జరిగే అవకాశం ఉందని నాస్కామ్ మంగళవారం ఓ రిపోర్ట్‌లో హెచ్చరించింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) ప్రపంచ వ్యాప్తంగా 2 శాతానికి సమానమయ్యే 12,000 మందిపై వేటు వేస్తోన్న నేపథ్యంలో నాస్కామ్ ప్రకటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఐటి పరిశ్రమకు ఇది ఓ మలుపు సమయని పేర్కొంది. "ప్రపంచవ్యాప్తంగా క్లయింట్‌లు ఐటి సేవల నుండి వేగవంతమైన, సౌలభ్యమైన, ఆవిష్కరణాత్మక ఫలితాలను డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఐటి కంపెనీలు కృత్రిమ మేధా (ఎఐ), ఆటోమేషన్‌పై దృష్టి పెడుతున్నారు. కొన్ని సాంప్రదాయ నైపుణ్యాలకు కాలం చెల్లుతోంది. ఉద్యోగులు కెరీర్ మార్పులు లేదా నైపుణ్య అభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. టిసిఎస్ ఇటీవల 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం ఈ ధోరణికి ఉదాహరణ. ఇతర ఐటి కంపెనీలు కూడా ఇలాంటి చర్యలు చేపట్టే అవకాశం ఉంది." అని నాస్కామ్ తెలిపింది. ఎఐ ప్రధానంగా మారుతోన్న నేపథ్యంలో నిర్దిష్ట నైపుణ్యాలు, అత్యంత ప్రత్యేక నైపుణ్యాల కోసం నియామకాలపె కంపెనీలు దృష్టి సారిస్తాయని నాస్కామ్ పేర్కొంది. ఈ మార్పులు స్వల్పకాలిక ఉద్యోగ నష్టాలకు దారితీసినప్పటికీ, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఆటో పరిశ్రమ ఎఐ, ఆటోమేషన్ ద్వారా గణనీయమైన మార్పులకు లోనవుతోంది. ఇది స్వల్పకాలంలో ఉద్యోగ కోతలకు దారితీసినప్పటికీ, నిరంతర అధ్యయనం, నైపుణ్యాభివృద్ధి ద్వారా కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడుతాయని.. ఈ క్రమంలో ఐటి నిపుణులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తమ స్కిల్స్‌ను ఎప్పటికప్పుడు పెంచుకోవాలని నాస్కామ్ సూచించింది.

## పీ అండ్ జీ పగ్గాలు భారతీయుడి చేతికి

మరో ప్రముఖ బహుళజాతి కంపెనీకి భారతీయుడు సారథ్యం వహించనున్నారు. అమెరికన్ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజం ప్రాక్టర్ అండ్ గాంబుల్ (పీ అండ్ జీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శైలేష్ జెజురికర్ నియమితులయ్యారు. 58 ఏళ్ల జెజురికర్ వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త బాధ్యతలను చేపట్టనున్నారు. 1989లో ఈ కంపెనీలో అసిస్టెంట్ బ్రాండ్ మేనేజర్‌గా చేరిన శైలేష్.. అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. గత ఆరేళ్లుగా కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ లిఫ్టుల తయారీ సంస్థ ఓటిస్ ఎలివేటర్స్ కంపెనీ బోర్డు సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. నాయకత్వ మార్పులో భాగంగా పీ అండ్ జీ ప్రస్తుత సీఈఓ జాన్ మోల్లెర్ స్థానంలో శైలేష్ నియ మితులయ్యారు. ఈ అక్టోబరులో జరగనున్న వాటాదారుల సమావేశంలో డైరెక్టర్ పదవికి పోటీ చేసేందుకు సైతం కంపెనీ బోర్డు జెజురికర్‌ను నామినేట్ చేసినట్లు పీ అండ్ జీ తెలిపింది. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఆటో, వ్యవసాయ యంత్రాల విభాగ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ జెజురికర్ చిన్న తమ్ముడే శైలేష్. కాగా, భారతీయ సంతతి నాయకులు కేవలం సాంకేతికతనే కాదు, అమెరికన్ వినియోగదారుల హృదయాలను, మనస్సులను కూడా దోచుకోగలరని పీ అండ్ జీ సీఈఓగా శైలేష్ నియామకం మరోసారి నిరూపించిందని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా అన్నారు. శైలేష్ జెజురికర్‌కు హైదరాబాద్‌తోనూ ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. అంతేకాదు, హెచ్‌పీఎస్‌లోనే చదువుకున్న మైక్రోసాఫ్ట్ చైర్మన్ సత్య నాదెళ్ల క్లాస్‌మేట్ కూడా. వీరిద్దరూ స్నేహితులని కూడా తెలిసింది. జెజురికర్, నాదెళ్లతోపాటు వరల్డ్ బ్యాంక్ ప్రస్తుత ప్రెసిడెంట్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ మాజీ సీఈఓ అజయ్ బంగా, అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్ కూడా హెచ్‌పీఎస పూర్వ విద్యార్థులే. జెజురికర్ విషయానికొస్తే, హెచ్‌పీఎసలో విద్యాభ్యాసం అనంతరం ముంబై యూనివర్సిటీ నుంచి బీఏ ఎకనామిక్స్, ఆ తర్వాత ఐఐఎం లక్నో నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

# జాతీయం - అంతర్జాతీయం

## మన సైనికుల్ని యుద్ధానికి పంపి.. వారి చేతులు కట్టేశారు:

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించింది. ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , ప్రియాంక గాంధీలు తమ వాదనలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, సీనియర్ నేత రాహుల్ గాంధీ కూడా ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుపట్టారు. లోక్‌సభలో ఆయన మంగళవారం మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. భారత్ పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోడీ తిరిగి ఎందుకు ప్రశ్నించలేదు ?ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోడీ చూపించలేదు. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్‌మునీర్‌ల లంచ్ విషయాన్ని మోడీ ఎందుకు ఖండించలేదు. ? జైశంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు,



యువకులు,వృద్ధులు చనిపోయారని, భార్య కళ్లముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు. 'మీకూ, సాయుధ బలగాలకూ అండగా నిలుస్తామని ప్రభుత్వానికి మేము చెప్పాం. ఆపరేషన్ ప్రారంభం కావడానికి ముందు కూడా ఇదే మాట చెప్పాం. మేమంతా ఈ విషయంలో గట్టిగా నిలబడ్డామని తెలియజేశాం. ' అని రాహుల్ అన్నారు. పహల్గా ఉగ్రదాడి సంఘటన పాకిస్థాన్ పనేనని, పాక్ దుశ్చర్యను ప్రతిఒక్కరూ ఖండించారని రాహుల్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ ఏకతాటిపై నిలిచారని అన్నారు. పహల్గాం దాడి బాధితులను తాము స్వయంగా కలిశామని చెప్పారు. త్రివిధ దళాలను సమర్ధవంతంగా ఉపయోగించేందుకు రాజకీయ సంకల్పం ఉండాలని, 1971 యుద్ధంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరించిందని, అప్పటి జనరల్‌మాణిక్‌షాకు ఇందిరాగాంధీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని గుర్తు చేశారు.

## చైనాలో భారీ వరదలు

చైనాను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈమేరకు అక్కడి మీడియా కథనాలను వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈక్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది.

ఇక, బీజింగ్‌లోని 80వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు



చెందినవారే 17వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీ లోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో కొంతమంది ప్రజలు అక్కడే చిక్కుకుపోయారు. నదుల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో దిగువన ఉండే ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు హెచ్చరించారు. పెద్దఎత్తున కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు దెబ్బతినడంతో.. పలు ప్రాంతాలు చీకటిమయమయ్యాయి.

హెబీలోని లువాన్‌పింగ్ కౌంటీ సరిహద్దుల్లో పలు కార్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ భారీ వర్షాలు, వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయని చైనా ప్రధానమంత్రి లి క్వియాంగ్ పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా?



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయ్యాయని ఏఐసిసి మల్లికార్జున ఖర్గే తెలిపారు. తమరు ప్రభుత్వ రంగ కారానాలు కాదు.. అబద్ధపు కారా?నాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ పై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ చర్చలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. కీలకమైన అంశంపై పార్లమెంటు లో చర్చ జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోడీ సభలో లేరని, కీలకమైన చర్చను వదిలేసి బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిందని తెలియజేశారు. పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. పహల్గాం దాడి తర్వాత పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని అడిగితే మోడీ స్పందించలేదని, ఘటన జరిగిన 3 నెలల తర్వాత పార్లమెంటులో చర్చ పెట్టారని మండిపడ్డారు. విపక్షాలు పాకిస్థాన్ కు మద్దతు ఇస్తున్నాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసత్యాలతో ఎక్కువకాలం ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. తాము ఎప్పుడూ పాకిస్థాన్ కు మద్దతు ఇవ్వలేదని, ఇవ్వబోము అని చెప్పారు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ.. కాంగ్రెస్ కు చాలా చరిత్ర ఉందని కొనియాడారు. పహల్గాం ఘటనతో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారని, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని ధ్వజమెత్తారు. తాము మొదట నుంచి చెబుతున్నామని, ఉగ్రవాద సమస్య బిజెపి హయాంలో మూడింతలు అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాల మూలాలు దెబ్బతీస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ పర్యటనలో చెప్పారని అన్నారు. పాక్ ఉగ్రవాదులు పహల్గాం వరకు ఎలా వచ్చారని, పహల్గాం దాడికి 3 రోజుల ముందు ప్రధాని జమ్మూ పర్యటన రద్దు చేసుకున్నారని ఎద్దేవ చేశారు. ప్రధాని పర్యటన రద్దు చేసుకుంటారని.

. పర్యాటకులను ఎలా అనుమతించారని నిలదీశారు. పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అన్నారని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అన్నీ తన ఘనతగా చెప్పుకునే జవాబుదారీ మోడీ.. పహల్గాం ఘటనకు ఎందుకు బాధ్యత వహించరు? అని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. సైనికులు సాధించిన విజయాన్ని కూడా రాజకీయం చేయడం తగదని.. ఆపరేషన్ సిందూర్ లో భారత విజయంపై కాంగ్రెస్ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

## ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి 60 వేల మంది బలి



అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) అండదండలతో, కార్పొరేట్ కంపెనీల చేయూతతో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో ఊగిపోతోంది. గత 21 నెలల కిందట మొదలైన ఈ మారణకాండలో ఇప్పటి వరకు 60 వేల మంది పైగా సాధారణ పౌరులు చనిపోయారు. వీరిలో అత్యధికులు చిన్నారులు, మహిళలే. గాజాలో కలుగుల్లో దాగున్న హమస్ తిరుగుబాటు దారులను అణిచేసే పేరుతో మొదలైన ఇజ్రాయిల్ సైనిక దాడులు ..అంతకంతకూ విస్తరించి జాత్యాం హకార దాడులుగా మారిపోయాయి. రక్తం రుచి మరిగిన పులిలా చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఊళ్లకు ఊళ్లనే మట్టుపెడుతోంది. నివాస ప్రాంతాలు, పాఠశాలలు, ప్రార్థన మందిరాలు, ఆస్పత్రులు, సహాయక శిబిరాలు అనే తేడా లేకుండా ఎడాపెడా క్షిపణి దాడులు చేస్తూ నిత్యం వందలాది మందిని హత్య చేస్తోంది. 2023 అక్టోబర్‌లో మొదలైన ఈ యుద్ధోన్మాద దాడుల్లో కనీసం 60,034 మంది చనిపోయారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. ఆకలితో అలమటిస్తూ..దప్పిక తీరే దిక్కులేక సహాయక శిబిరాల వద్ద గుప్పెడు మెతుకుల కోసం, గొంతు తడిపేంత నీటి కోసం కుస్తీలు పడుతున్న నిస్సాయులపై ఇజ్రాయిల్ సైనిక బలగాలు వైమానిక దాడులతో విరుచుకు పడుతూనేవున్నాయి. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఇదే తరహా దాడుల్లో 62 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. వీరిలో 19 మంది సహాయం కోసం ఎదురుచూస్తున్న అభాగ్యులుండటం దయనీయం. వీరి మరణాలతో ఇప్పటి వరకు ఇజ్రాయిల్ దాడుల్లో చనిపోయినవారి సంఖ్య 60 వేలు దాటింది. ఈ దాడుల్లో మరో 1.45 లక్షల మంది గాయపడ్డారు. మతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. 662 రోజులుగా సాగించిన ఈ మారణకాండలో గాజా మొత్తం జనాభాలో ప్రతి 36లో ఒకరిని చంపేసినట్లు అయ్యింది. రోజు సగటున 90 మందిని హత్య చేశారు. అంతర్జాతీయ సమాజం అందిస్తున్న మానవ సహాయాన్ని ఇజ్రాయిల్ అడ్డుకొని ఆటంకాలు సృష్టించిన కారణంగా సకాలంలో సహాయాన్ని పొందలేక ఆకలి దప్పికలతో అలమటించి 147 మంది చనిపోయారు. ఇలా చనిపోయినవారిలో 88 మంది చిన్నారులే.

## ఇదేనా ప్రజాస్వామ్యం ?

న్యూఢిల్లీ : కల్పిత ఆరోపణలపై చత్తీస్‌ఘడ్ జిఆర్‌పి బలగాలు అరెస్టు చేసిన నన్‌లను కలుసుకోవడానికి సీపీఐ(ఎం), సీపీఐ, కేసీ(ఎం)ల నేతలతో కూడిన ప్రతినిధి బృందానికి దుర్గ్ జైలు పాలనాయంత్రాంగం అనుమతి నిరాకరించడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. పారదర్శకతను, జవాబుదారీతనాన్ని, వ్యక్తుల హక్కులను అణచివేసే ప్రయత్నమిదని, ఇది ఎంత మాత్రమూ సమర్ధనీయం కాదని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రతినిధి బృందంలో సీపీఐ(ఎం) నేత బృందాకరత్, ఎంపీలు కె.రాధాకృష్ణన్, ఎ.ఎ.రహీమ్, సీపీఐ నేత అనీ రాజా, ఎంపి పి.పి.సునీర్, కేరళ కాంగ్రెస్ (ఎం) నేత, ఎంపి జోస్ కె.మణి వున్నారు. అరెస్టయిన నన్‌లను కలుసుకోవడానికి ముందుగానే రాతపూర్వకంగా అనుమతి కోరినప్పటికీ పేలవమైన కారణాలతో మంగళవారం ప్రతినిధి బృందానికి అనుమతి నిరాకరించారు. తీవ్రంగా దీనిపై నిరసన



తెలియచేయడంతో బుధవారం వారిని కలుసుకోవడానికి అనుమతి మంజూరు చేశారని పొలిట్‌బ్యూరో ప్రకటన పేర్కొంది. రాజకీయ నేతలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నన్‌లను సందర్శించడానికి, నిర్బంధంలో వున్న వారి పరిస్థితిని అంచనా వేయడానికి తొలుత అనుమతిని నిరాకరించడమనేది, అనుసరించాల్సిన ప్రక్రియ పట్ల, మానవ హక్కుల పట్ల ప్రభుత్వం యొక్క ఆందోళనకరమైన నిర్లక్ష్యాన్ని మరింత నొక్కిచెబుతోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య సూత్రాలపై ప్రత్యక్షంగా దాడి జరపడమే కాగలదు, అలాగే విచారణను అణచివేయడానికి, అసమ్మతి వాణిని వినిపించే వారి గొంతు నొక్కివేయడానికి ఉద్దేశించినవేనని ఆ ప్రకటన విమర్శించింది. కేంద్ర, రాష్ట్రాల్లోని బిజెపి నేతృత్వంలో గల ప్రభుత్వాల నిరంకుశ స్వభావాన్ని ఈ చర్యలు నొక్కి చెబుతున్నాయని పేర్కొంది. నన్‌లపై మోపిన అభియోగాలు నిరాధారమైనవని, వారి ప్రాథమిక హక్కులను దారుణంగా ఉల్లంఘిస్తున్నాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది. నన్‌లను అరెస్టు చేయడమనేది ఇక్కడ ఒక్క చోట జరిగిన సంఘటనగానే చూడలేమని, మత స్వేచ్ఛను దెబ్బతీసే, మైనారిటీ కమ్యూనిటీలను వేధించే విస్తృత ధోరణిలో భాగంగా చూడాల్సి వుందని పేర్కొంది. ఈ అరెస్టులో కూడా ఒక ధోరణి కనిపిస్తోందని, భజరంగ్ దళ్ ఆదేశాల మేరకే ఇది జరిగిందని పేర్కొంది. మన రాజ్యాం గంలో పొందుపరిచినట్లుగా స్వేచ్ఛగా, శాంతియుతంగా ప్రతి ఒక్కరూ తమ విశ్వాసాన్ని ఆచరించే హక్కును ఎంతటి వ్యయ ప్రయాసలకోర్చి అయినా పరిరక్షించాలని పొలిట్‌బ్యూరో స్పష్టం చేసింది.

## చంద్రుడి వైపు దూసుకెళుతున్న గ్రహశకలం.. భూమిపైనా ప్రభావం!

అంతరిక్షంలో ఓ గ్రహశకలం చంద్రుడి వైపు దూసుకెళుతోందని నాసా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు 15 అంతస్తుల భవన పరిమాణంలో ఈ గ్రహశకలం ఢీ కొడితే చంద్రుడి ఉపరితలంపై 800 అడుగుల మేర భారీ గుంత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం భూమిపైనా పడుతుందని అంచనా వేశారు. నాసా జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ గుర్తించిన ఈ గ్రహశకలాన్ని 2024 వైఆర్4 గా వ్యవహరిస్తున్నారు. ఇది 2032 చంద్రుడిని తాకనుందని చెబుతున్నారు. అయితే, ఈ గ్రహశకలం చంద్రుడిని ఢీ కొట్టే అవకాశం స్వల్పంగానే ఉందని వివరించారు. 2024 వైఆర్4 గ్రహశకలం చంద్రుడిని ఢీ కొడితే భారీ విస్ఫోటనం ఏర్పడుతుందని, గ్రహశకలం ముక్కలైపోతుందని నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ గ్రహశకలం ముక్కలు భూమివైపు వస్తాయని,

వాటివల్ల భూ కక్ష్యలో తిరగుతున్న ఉపగ్రహాలకు ముప్పు పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కటీ ఒక్కో మీటర్ పరిమాణంలో ఉండే ఈ గ్రహశకలం ముక్కలు కనుక ఢీ కొడితే ఉపగ్రహాలు దెబ్బతింటాయని తెలిపారు. ప్రస్తుతం భూమి చుట్టూ సుమారు 10 వేలకు పైగా యాక్టివ్ ఉపగ్రహాలు తిరుగుతున్నాయని, మరో 25 వేల వరకు అంతరిక్ష వ్యర్థాలు ఉన్నాయని నాసా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే, 2024 వైఆర్4 గ్రహశకలం చంద్రుడిని ఢీ కొట్టే అవకాశం స్వల్పంగానే ఉండడంతో ముప్పు ఉండకపోవచ్చని వివరించారు.

## ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడులు..

రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు కొనసాగుతోంది. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ దేశం లోని జైలుపై మాస్కో వైమానిక దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. ఈ దాడిలో 17 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మంది గాయపడినట్టు తెలిపారు. ఉక్రెయిన్ లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతం లోని జైలుపై ఈ దాడి జరిగినట్టు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్సా లోని మరో కాలనీపై కూడా ఈ దాడుల ప్రభావం కనిపించిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో 17 మంది చనిపోగా, 42 మంది ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. సిబ్బందిలో ఒకరితో పాటు మరికొందరు గాయపడ్డారని తెలిపారు. జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.

మరో మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిందని , ప్రసూతి ఆస్పత్రితో సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఖైదీలు ఎవరూ జైలు నుంచి తప్పించుకోలేదని, స్పష్టం చేశారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు కీవ్ అధికారులు పేర్కొన్నారు. జైళ్ల వంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. ఇక రష్యా ప్రయోగించిన వాటిలో 32 డ్రోన్‌లను అడ్డుకున్నామని ఆ దేశ వైమానిక దళం తెలిపింది.



## రష్యా తీరంలో భారీ భూకంపం..

రష్యాను భారీ భూకంపం కుదిపివేసింది. రష్యా తూర్పు తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్‌స్కక తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రత 8.0గా రిక్టర్ స్కేలుపై తొలుత నమోదైందని అమెరికా జాతీయ సునామీ కేంద్రం తెలిపింది. తర్వాత దాన్ని 8.7గా సవరించింది. ఈ భూకంపం కారణంగా రష్యాలోని కంచట్కా ప్రాంతంలో ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. కంచట్కాలో వచ్చిన భూకంపం నేపథ్యంలో అమెరికా, జపాన్ తదితర దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అలస్కా, హవాయి ద్వీపాలను కలుపుకుని పలు ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. కాగా, ఒక మీటర్ ఎత్తులో సునామీ వచ్చే అవకాశం ఉందని జపాన్ వాతావరణ కేంద్రం తొలుత హెచ్చరించింది. తర్వాత దాన్ని మూడు మీటర్లుగా సవరించింది. పలుమార్లు సునామీలు వచ్చే అవకాశం ఉందని.. హెచ్చరికలు ఎత్తివేసే వరకు సముద్ర తీరానికి వెళ్లవద్దని సూచించింది.

## ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారా?

**అని చిదంబరం అడగడం దారుణం**

న్యూఢిల్లీ : పహల్గాం దాడి అమానుష ఘటన అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను తీవ్రవాదులు చంపడం దారుణమని మండిపడ్డారు. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగించారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్‌ఐఎకు అప్పగించామని వివరించారు. 'శాస్త్రీయ దర్యాప్తు జరపడంలో ఎన్‌ఐఎకు మంచి పేరు ఉంది, ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు ఆధారాలున్నాయా? అని, కాంగ్రెస్ నేత చిదంబరం ప్రశ్నించారు, మీరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారా?' అని అమిత్ షా ఎద్దేవా చేశారు. పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్థాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హోంశాఖ మంత్రి తెలియజేశారు.

# చక్కని ఆరోగ్యం

## చేపలు, మాంసం కంటే బలమైన ఆహారం..!



కూరగాయలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ప్రతిరోజూ ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కూరగాయలను చేర్చుకోవాలి. కూరగాయలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు లభిస్తాయి. అలాంటివి ఆరోగ్యానికి చాలా అద్భుతాలు కలిగిస్తుందని ఆరోగ్యనిపుణులు కూడా చెబుతున్నారు. అలాంటి వాటిలో ఒకటి లింగుడా కూరగాయ. ఈ కూరగాయ ఎక్కువగా పర్వత ప్రాంతాల్లో కనిపిస్తుంది. ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన కూరగాయలలో ఒకటిగా పరిగణించబడుతుంది. లింగాడ్ కూరగాయను లింగాడ్, లుంగుడు, కస్రోడ్ అని కూడా పిలుస్తారు. ఈ అడవి కూరగాయ తినడం వల్ల శరీరం చాలా బలంగా ఉంటుంది. ఈ కూరగాయ అపారమైన ప్రయోజనాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలోని దట్టమైన అడవులలో కనిపించే లింగడ్ అనే అడవి కూరగాయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఈ మొక్క అడవులలో సహజంగా పెరుగుతుంది. స్థానికులు దీనిని చాలా కష్టపడి సేకరించి మార్కెట్లలో విక్రయిస్తారు. లింగుడా కూరగాయ రుచిలో కూడా చాలా ప్రత్యేకమైనది. దీనిని ఊరగాయగా కూడా తయారు చేస్తారు.లింగుడా కూరగాయలలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కణాలను దెబ్బతినకుండా రక్షించడానికి ఇవి చాలా ముఖ్యమైనవి. లింగుడాలోని విటమిన్ ఎ, కెరోటిన్ వల్ల ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.వర్షాకాలంలో ఈ కూర తినడం కళ్ళకు మంచిది. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ పుష్కలంగా ఉంటాయి. పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ కంటి చూపును మెరుగుపరచడానికి లింగుడ తినవచ్చు. పర్వతాలలో మీకు తెలిసినవారు ఎవరైనా ఉంటే, వారిని అడిగి ఖచ్చితంగా తెప్పించుకుని తినండి. ఈ కూరగాయ కాల్షియం, రాగి, జింక్, భాస్వరం లోపాన్ని నివారిస్తుంది. ఎముకలకు ఈ పోషకాలు అవసరం. అవి ఎముకల సాంద్రత, బలాన్ని కాపాడుతాయి. ఎముకల అభివృద్ధికి కూడా దీనిని తీసుకోవాలి. లింగుడాలో అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీ శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కాకపోతే, దానిని తినడం ఖచ్చితంగా ప్రయోజనకరంగా ఉంటుంది. కొండ కూరగాయ లింగుడా తరచూ తినటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారికి కూడా మంచిది. చర్మం ఆరోగ్యంగా మారుతుంది. జుట్టు రాలటం ఆగిపోతుంది. గుండె జబ్బులు దరిచేరకుండా ఉంటుంది. క్యాన్సర్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ప్రోటీన్ లోపం తొలగిపోతుంది.

## హెల్తీగా ఉండాలంటే..

### రోజు వీటిని నానబెట్టి తినాల్సిందే..!




బాదం పోషక విలువలతో నిండిన అద్భుతమైన ఆహారం. ప్రతిరోజూ నానబెట్టిన బాదం తీసుకోవడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్య లాభాలు కలుగుతాయి. మెదడు ఆరోగ్యం నుండి బరువు నియంత్రణ వరకు, చర్మ మెరుపు నుండి రోగనిరోధక శక్తి వరకు.. నానబెట్టిన బాదంతో కలిగే ప్రయోజనాలు ఎన్నో. బాదం పప్పులు పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాల్లో ఒకటి. వీటిని నానబెట్టి తినడం ద్వారా శరీరానికి మంచి శక్తిని ఇవ్వవచ్చు. బాదంలో ఉండే సహజమైన కొవ్వులు, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ మన ఆరోగ్యాన్ని కాపాడటంలో చాలా ముఖ్యమైనవి. నానబెట్టిన బాదంలో ఉండే విటమిన్ E, ఒమేగా 3 కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచడంలో, మానసికంగా ఉత్సాహంగా ఉండేలా చేయడంలో ఉపయోగపడతాయి. బాదంలో ఉండే మంచి కొవ్వులు, ముఖ్యంగా మోనోసాచురేటెడ్ ఫ్యాట్లు గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. నానబెట్టిన బాదం తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఇది గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నానబెట్టిన బాదం మధుమేహం ఉన్నవారికి ఉపయోగపడతాయి. ఇవి శరీరంలో చక్కెరను గ్రహించే ప్రక్రియను నెమ్మదిగా చేస్తాయి. దీని వల్ల గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. బాదంలో ఉండే డైటరీ ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి మలబద్ధకాన్ని తగ్గించడంతో పాటు పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. బాదంలో ఉండే కాల్షియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు ఎముకలను దృఢంగా చేస్తాయి. రోజూ నానబెట్టిన బాదం లను తినడం ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

విటమిన్ E, జింక్, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే బాదం శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించడంలో ఇవి సహాయపడతాయి. బాదంలో ఉండే ప్రోటీన్, ఫైబర్ శరీరానికి త్వరగా నిండుగా ఉన్న భావనను కలిగిస్తాయి. ఆకలిని అదుపు చేయడంలో సహాయపడడం వల్ల ఎక్కువగా తినడం తగ్గుతుంది. దీని వల్ల బరువును అదుపులో ఉంచుకోవచ్చు.

## ఈజీగా బరువు తగ్గాలంటే..

### ఈ జపనీస్ ట్రిక్ ట్రై చేయండి..



అయితే, జపనీస్ శాస్త్రవేత్తలు గత కొన్ని సంవత్సరాలుగా దీనిపై పరిశోధనలు చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రభావాన్ని ఇవ్వగల సులభమైన మార్గం ఏదైనా ఉందా అని వారు తెలుసుకోవాలనుకున్నారు? ఈ క్రమంలోనే జపనీస్ పరిశోధకులు వాకింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశారు. జపనీస్ ప్రజలు దీనిని చాలా బాగా అనుసరిస్తున్నారు. ఈ కారణంగానే మీరు గమనించినట్లయితే జపనీస్ ప్రజలు చాలా అరుదుగా ఊబకాయంతో కనిపిస్తారు. మంచి ఆరోగ్యం కోసం మీరు రోజుకు 10,000 అడుగులు నడవాలనే మాట మీరు విని ఉంటారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ఇది కొత్త ఫిట్‌నెస్ మంత్రంగా మారింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యాప్‌లు, ఆఫీస్ వెల్‌నెస్ ఛాలెంజ్, వాట్సాప్ ఫార్వర్డ్‌లు అన్నీ మీరు రోజుకు 10 వేల అడుగులు నడిస్తే ఎల్లప్పుడూ ఫిట్‌గా ఉంటారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇది బరువును వేగంగా తగ్గిస్తుందని చెబుతున్నారు. అయితే, జపనీస్ శాస్త్రవేత్తలు గత కొన్ని సంవత్సరాలుగా దీనిపై పరిశోధనలు చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రభావాన్ని ఇవ్వగల సులభమైన మార్గం ఏదైనా ఉందా అని వారు తెలుసుకోవాలనుకున్నారు? ఈ క్రమంలోనే జపనీస్ పరిశోధకులు వాకింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశారు. దీనిని ఇప్పుడు ఇంటర్వెల్ వాకింగ్ శిక్షణ అని పిలుస్తారు. జపనీస్ ప్రజలు దీనిని చాలా బాగా అనుసరిస్తున్నారు. ఈ కారణంగానే మీరు గమనించినట్లయితే జపనీస్ ప్రజలు చాలా అరుదుగా ఊబకాయంతో ఉంటారు. ఆ టెక్నిక్ ఏమిటంటే:

జపాన్‌లోని షిన్షు యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు ఈ వాకింగ్ శైలిని అభివృద్ధి చేశారు. ఇందులో నెమ్మదిగా నడవడం లేదా కష్టమైన ట్రెక్కింగ్ ఉండవు. ఇందులో మీరు 3 నిమిషాలు వేగంగా నడవాలి. మాట్లాడటం కష్టమయ్యేంత వేగంగా తర్వాత 3 నిమిషాలు నెమ్మదిగా నడవండి. చాలా హాయిగా నడవండి. ఈ చక్రం 30 నిమిషాల పాటు రిపీట్ చేస్తూ ఉండాలి. ఇలా వారానికి 4 రోజులు చేయాలని చెబుతున్నారు. అతి తక్కువ సమయంలోనే 10,000 అడుగులు నడవడం ద్వారా జరగని మార్పులను మీరు గమనిస్తారని అంటున్నారు. వాషింగ్టన్ పోస్ట్ ప్రకారం..ఈ టెక్నిక్‌ను మొదట 2007లో హిరోషి నోస్, షింజు మసుక్ నేతృత్వంలోని అధ్యయనంలో ప్రయత్నించారు. ఈ అధ్యయనంలో రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. ఒకరు ఇంటర్వెల్ వాకింగ్ చేశారు. మరొకరు సాధారణ స్థిరమైన వేగంతో నడిచారు. ఫలితంగా ఇంటర్వెల్ వాకింగ్ గ్రూప్‌లో తక్కువ రక్తపోటు, బలమైన తొడ కండరాలు, మెరుగైన గుండె, ఊపిరితిత్తుల సామర్థ్యం ఉన్నాయి. 2020- 2024 మధ్య మరిన్ని అధ్యయనాలు దీనిని నిరూపించాయి. ఇంటర్వెల్ వాకింగ్ శిక్షణ వృద్ధులు, టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులపై కూడా గొప్ప ఫలితాలను చూపించింది. ఇంటర్వెల్ వాకింగ్ శిక్షణ కొలెస్ట్రాల్‌ను మెరుగుపరిచింది.

## 20 ఏళ్లకే ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న యువత..?



ఇప్పటి వరకు ఎక్కువగా పెద్దవాళ్లలో మాత్రమే కనిపించిన ఫ్యాటీ లివర్ సమస్య.. ఇప్పుడు 20 ఏళ్ల యువతలోనూ కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా మద్యం తాగకపోయినా ఈ సమస్య వస్తుండటం గమనార్హం. అయితే భయపడాల్సిన అవసరం లేదు. జీవనశైలిలో సరైన మార్పులు చేసుకుంటే ఈ సమస్యను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో ఫ్యాటీ లివర్ సమస్య యువతలో ఆందోళనకరంగా పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణాలు మారిన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, ఎక్కువ కొవ్వు పదార్థాలు తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం వంటివి. ఈ అలవాట్లు యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గతంలో ఈ జబ్బు పెద్ద వాళ్లలో కనిపించేది. కానీ ఇప్పుడు 20లలో ఉన్న యువతలో కూడా వస్తోంది. చాలా సార్లు ఎలాంటి గుర్తులు కనిపించకుండానే ఇది ముందుకెళుతుంది. ముఖ్యంగా మద్యం తాగకపోయినా, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనే సమస్య యువతను పట్టి పీడిస్తోంది. ఫ్యాటీ లివర్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే.. అది నెమ్మదిగా నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, ఫైబ్రోసిస్, సిర్రోసిస్, చివరికి లివర్ క్యాన్సర్ కు దారితీయవచ్చు. అయితే శుభవార్త ఏంటంటే.. మొదట్లోనే ఈ సమస్యను గుర్తిస్తే నిపుణుల సలహాతో జీవనశైలిని మార్చుకోవడం ద్వారా దీన్ని పూర్తిగా నయం చేయవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెడిటరేనియన్ డైట్ కాలేయానికి చాలా మంచిది. ఇందులో పండ్లు, కూరగాయలు, గింజలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె, కొవ్వుండే చేపలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఆహారంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు కాలేయంలో కొవ్వు చేరడాన్ని సమర్థవంతంగా తగ్గిస్తాయి. ప్రతిరోజూ 30 నిమిషాలు సాధారణ వ్యాయామం చేయడం లేదా వారానికి కనీసం 150 నిమిషాలు కసరత్తు చేయడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను అదుపులో పెట్టొచ్చు. ఒకే చోట కదలకుండా కూర్చునే నిశ్చల జీవనశైలి అనేది నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ పెరగడానికి ప్రధాన కారణం. కాబట్టి యాక్టివ్‌గా ఉండటం చాలా ముఖ్యం.

సరైన ఆహారం తీసుకుంటూ.. వ్యాయామం చేస్తూ నెమ్మదిగా బరువు తగ్గడం వల్ల కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును సమర్థవంతంగా తగ్గించవచ్చు. ఒక్కసారిగా బరువు తగ్గడానికి ప్రయత్నించకుండా.. క్రమంగా, నిలకడగా బరువు తగ్గేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## ఈ డ్రింక్స్ తాగితే ఫుల్ ఎనర్జీతో ఉంటారు..!



వర్షాకాలం వచ్చిందంటే చాలా మందికి గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు కలుగుతుంటాయి. వాతావరణ మార్పులు, తక్కువ నీరు తాగడం వంటి కారణాల వల్ల ఇవి తలెత్తుతాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో సులభంగా తయారయ్యే కొన్ని హోం డ్రింక్స్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వర్షాలు మొదలవగానే వాతావరణంలో తేమ పెరుగుతుంది. అదే సమయంలో చాలా మందికి జీర్ణ సమస్యలు వస్తుంటాయి. గ్యాస్, అజీర్ణం, వికారం, మలబద్ధకం లాంటి సమస్యలు ఎక్కువవుతాయి. దీనికి ముఖ్య కారణాలు.. తక్కువ నీరు తాగడం, వాతావరణ మార్పులు, కలుషితమైన ఆహారం లేదా నీరు. ఇలాంటి పరిస్థితుల్లో జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఇంట్లో సులువుగా తయారు చేయగల కొన్ని ఆరోగ్యకరమైన డ్రింక్స్ చాలా ఉపయోగపడుతాయి.

అల్లం టీ: అల్లం టీ తాగడం వల్ల అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు తగ్గుతాయి. అల్లంలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు వర్షాకాలంలో పెరిగే పేగు అంటువ్యాధుల నుండి రక్షణ ఇస్తాయి. రోజూ ఒక కప్పు వేడి అల్లం టీ తాగడం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పుదీనా టీ: పుదీనాలో సహజంగా ఉండే గుణాలు పేగుల్లోని గ్యాస్ ను తగ్గిస్తాయి. అజీర్ణాన్ని తగ్గిస్తాయి. ఇది శరీరానికి తాజాగా ఉన్న భావననిస్తుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా భోజనం తర్వాత తాగితే మంచి ఫలితం ఉంటుంది. సోంపు టీ: సోంపు జీర్ణ వ్యవస్థను ఉత్తేజపరచడంలో చాలా సహాయపడుతుంది. ఈ టీ తాగడం ద్వారా గ్యాస్ వల్ల వచ్చే అసౌకర్యం తగ్గుతుంది. అలాగే శరీరంలోని మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు సోంపు టీ తాగడం మంచిది.కొత్తిమీర టీ: కొత్తిమీర కాలేయాన్ని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు పదార్థాలను తొలగించడంలో తోడ్పడుతుంది. కొత్తిమీర టీ తాగడం వల్ల అజీర్ణం, ఉబ్బరం, ఎసిడిటీ లాంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. ఇది శరీరానికి సహజంగా శుద్ధి చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. నిమ్మకాయ టీ: నిమ్మకాయలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణక్రియను ఉత్తేజపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహకరిస్తుంది. వర్షాకాలంలో కలుషితమైన నీరు తాగడం వల్ల కలిగే అంటువ్యాధులను ఇది ఆపడంలో సహాయపడుతుంది. నిమ్మకాయ టీ తేలికపాటి మూత్రవిసర్జనగా పనిచేస్తూ శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. జీలకర్ర టీ: జీలకర్ర టీ శరీరానికి తేలికపాటి డిటాక్స్ డ్రింక్ గా పని చేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా.. పోషకాలను శరీరం బాగా గ్రహించేందుకు సహాయపడుతుంది. గ్యాస్, అజీర్ణం లాంటి సమస్యలు తరచూ వచ్చే వారికి ఇది చాలా మేలు చేస్తుంది.

## ఖాళీ కడుపుతో ఇలా చేశారంటే..

**100 సమస్యలకు ఫర్‌ఫెక్ట్ పరిష్కారం**

బెండకాయ, మన నిత్య ఆహారంలో ఒక భాగంగా ఉండే ఈ కూరగాయ కేవలం వంటలకు రుచిని ఇవ్వడమే కాకుండా, దానిలో దాగి ఉన్న అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలతో మన శరీరాన్ని సంరక్షిస్తుంది. ముఖ్యంగా, బెండకాయ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు అని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. లేడీఫింగర్ వెజిటేబుల్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మరి లేడీఫింగర్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని మీకు తెలుసా? లేడీఫింగర్‌లో యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం, కాల్షియం, ఫోలేట్, విటమిన్ సి, విటమిన్ బి, ఫోలేట్ ఉంటాయి, ఇది గుండె ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. లేడీఫింగర్ వాటర్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. లేడీఫింగర్‌లో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. లేడీఫింగర్ వాటర్ తాగడం వల్ల మంట తగ్గుతుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు అనేక వ్యాధులను నివారిస్తాయి. ఓక్రా నీటిలో కేలరీలు ఉండవు. ఓక్రా నీటిలో ఫైబర్ ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఎక్కువసేపు ఆకలిగా అనిపించకపోవడం వల్ల, అతిగా తినడం జరగదు. ఓక్రా నీరు తాగడం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. లేడీ ఫింగర్ వాటర్ తాగడం వల్ల షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవుతాయి. నిజానికి, లేడీ ఫింగర్ వాటర్ షుగర్ లెవెల్స్‌ని తగ్గిస్తుంది. నిజానికి, లేడీ ఫింగర్ లో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది.లేడీఫింగర్ నీటిలో కరిగే ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. రోజూ లేడీఫింగర్ నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది.కొలెస్ట్రాల్‌ను నియంత్రించే లేడీఫింగర్ నీటిలో అధిక కరిగే ఫైబర్ ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రించినట్లయితే, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. లేడీఫింగర్ నీటిలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే మీరు లేడీఫింగర్ వాటర్ తప్పక తాగాలి.




# సినిమా

## నైట్ షెడ్యూల్ టైం..


### రాంచరణ్ పెద్ది షూటింగ్ ఇప్పుడెక్కడ జరుగుతుందో తెలుసా..?



ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించి మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఉప్పెన డైరెక్టర్‌తో ఈ సారి ఎలాగైనా మంచి హిట్టుకొట్టాలని చూస్తున్నాడు.

## ఫ్యాషన్‌షోలో తళుక్కుమన్న జాన్వీ కపూర్






## భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.



## ప్రభాస్ మనసు గెలుచుకున్న మహావతార్ నరసింహ..

### పవర్ ఫుల్ విజన్ అంటూ కామెంట్

హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయిన తర్వాతి రోజు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మౌత్ టాక్‌తో భారీ కలెక్షన్స్ సాధిస్తున్న చిత్రం మహావతార్ నరసింహ. 50 ఏళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ మూవీ "భక్త ప్రహ్లాద" తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శ్రీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదుని జీవితం ఆధారంగా రూపొందిన ఆ చిత్రం, అప్పట్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్వీ రంగారావు హిరణ్యకశిపుడిగా, అంజలీదేవి ప్రహ్లాదుని తల్లిగా, తరుణ్ మదర్ రోజారమణి ప్రహ్లాదుడిగా నటించిన ఈ చిత్రానికి చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు. మెయ్యప్పన్ నిర్మించిన ఈ చిత్రం ప్రహ్లాదుడి కథకు సినిమాటిక్ రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. అయితే, ఇప్పుడు ఆ గొప్ప కథను ఆధునిక సాంకేతికతతో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది హొంబలే ఫిల్మ్స్. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా పదేళ్లపాటు వరుసగా సినిమాలు చేయనున్న నేపథ్యంలో మరో నిర్మాణ సంస్థ క్లీమ్ ప్రొడక్షన్స్ తో చేతులు కలిపింది హొంబలే. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం మహావతార్ నరసింహ కాగా, ఇది బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఈ 3%ణ% యానిమేషన్ మూవీలో మొదటి నలభై నిమిషాలు, చివరి అరగంట భారీ ఎమోషనల్ హైలైట్‌గా నిలుస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. థియేటర్లలో ఈలలు, కేకలతో సందడి మామూలుగా లేదంటూ రివ్యూస్ వెల్లువెత్తుతున్నాయి. సినిమా లోని గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రపంచ స్థాయిలో ఉందన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. పురాణాలను ఆధునిక తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నంగా ఈ మూవీ నిలుస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన ప్రభాస్ మూవీపై ప్రశంసల జల్లు కురిపించారు. పవర్ ఫుల్ విజన్‌తో మహావతార నరసింహ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన హొంబలే ఫిల్మ్ కి శుభాకాంక్షలు. సినిమా చాలా బాగుంది. యాక్షన్ సన్నివేశాలు, యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన సన్నివేశాలు అద్భుతం. దర్శకుడు అశ్విన్ కుమార్, చిత్ర బృందానికి నా అభినందనలు అని పేర్కొన్నారు. ప్రభాస్ ఈ సినిమాపై తన అభిప్రాయం వ్యక్తం చేసినందుకు హొంబలే చిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేసింది.



# ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం

-మొదటిపేజీ తరువాయి

వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి. కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్–బెంగళూరు–అమరావతి–చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30–35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

డాల్ఫిన్ సిటీ.. బొటానికల్ గార్డెన్

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చుని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్–నాటఃఅ మేనేజింగ్



ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఓటఇ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఌఎఎఅతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు–దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లాజిస్టిక్ పార్క్ కు లైన్ క్లియర్

సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ పలు కంపెనీల సీఈవోలతో భేటీ అవుతున్నారు. ఇందులో బుధవారం క్యాపిటాల్యాండ్ అఖా సంజీవ్ దాస్ గుప్తాతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. అఐఎ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఎ సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి విజ్ఞప్తిపై క్యాపిటా ల్యాండ్ సిఈఓ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ.. ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలిసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్.. శ్రీ సిటీ సమీపంలో 400 కోట్ల రూపాయల పెట్టుబడితో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను స్థాపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా దాదాపు 5వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నార ఊఓా.నం. 39, తేదీ. 25-03-2025లో పేర్కొన్న ప్రతిపాదిత భూసేకరణ నుండి మొత్తం 110 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తమ భూమిని మినహాయించాలని కోరారు. ఌఎఎఅ ద్వారా శ్రీసిటీకి కేటాయింపు కోసం కొల్లాడం గ్రామంలో భూసేకరణకు ఇచ్చిన ప్రకటనలో సర్వే నంబర్లు 3 నుండి 153 వరకు తమ సంస్థ భూములు ఉన్నాయని తెలిపారు. ఌఎఎఅ అధికారులతో మాట్లాడి క్యాపిటాల్యాండ్ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్

**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభూతిని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్‌లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్‌ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్‌లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్‌ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, చాలా సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్‌లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్‌లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్‌తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్‌లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాలన, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు. శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్‌లో బీ.టెక్, ఇంగ్లాండ్‌లోని లీడ్స్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఙ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియాలో యూట్యూబర్ అన్విత వ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్‌ల కోసం పెద్ద ఇండోర్, అవుట్‌డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్‌ను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్‌ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫిర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్‌ఓలు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024–25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకు న్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి




సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు ఎన్ టీ అర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై రైలు తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

-మొదటిపేజీ తరువాయి

ఆయన సందేహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చిట్ చాట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. టమోటాకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సైతం రాయలసీమకు రానుందని చెప్పారు. రాయదుర్గంలో సాగయ్యే వంకాయకు రుచి బాగా ఉంటుందన్నారు. అలాగా టమోటా రైతులు కూడా విభిన్నంగా పండించేందుకు ట్రై చేయాలని చెప్పారు. రెండో పంట వరి వేయకుండా వేరే పంట వేస్తే రైతులకు మేలు జరిగే అవకాశముందన్నారు. అయితే అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు. క్వినోవా మంచి రేటు ఉండడంతో కొంత మంది క్వినోవా వేస్తున్నారు. కానీ మన దగ్గర అది పనికి రాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. చిత్తూరు పాడి రైతులకు మంచి ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంత మంది పాడి పరిశ్రమని శాసిస్తున్నారని ఆరోపించారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో గొడవలు రావడమనేది సహజమన్నారు. తెలుగుదేశం పార్టీతో తమకు సహజ సిద్ధమైన పొత్తు ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఇక్కడి ప్రజలు రెండు మైండ్ సెట్లతో ఉన్నారన్నారు. వారి మైండ్ సెట్ మార్చాల్సిన అవసరం అయితే లేదని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆయన పర్యటిస్తున్నారు. ఆ క్రమంలో ప్రస్తుతం ఆయన రాయలసీమలో పర్యటిస్తున్నారు. మంగళవారం కర్నూలు జిల్లాలో ఆయన పర్యటించారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ తప్పదని ఆయన స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## ఆత్మస్థైర్యం కోల్పోవద్దు..

-మొదటిపేజీ తరువాయి

బయటపడ్డారాయన. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం పెదనెమలిపురికి చెందిన గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని. అయితే ఆ పార్టీలో కొనసాగడం జీర్ణించుకోలేక పోతున్న పెదనెమలిపురి టీడీపీ నాయకులు, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆయనను తీవ్రంగా వేధించడంతో పాటు, ఒకసారి దాడి చేసి చేయి కూడా విరగ్గొట్టారు. ఇదే విషయాన్ని ఆయన జగన్‌కు తెలిపారు. మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్డిలకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారని, దీంతో తీవ్ర మనస్థాపం చెందిన తాను, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించానని చెప్పారు. దీర్ఘకాల చికిత్స అనంతరం కాస్త కోలుకున్నాకే జగన్‌ను కలిసేందుకు వచ్చానని చెప్పారాయన. లక్ష్మీనారాయణ యోగక్షేమాలు విచారించిన వైఎస్ జగన్.. ఆయనకు ధైర్యం చెప్పారు. ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, పార్టీ యువజన విభాగం కార్యదర్శి పి.శివారెడ్డి తదితరులు జగన్‌ను కలిసినవాళ్లలో ఉన్నారు.

## జనాల్లోకి మంత్రులు...

## సీనియర్లు చివరి ప్రయత్నాలు

-మొదటిపేజీ తరువాయి

మరి నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు. తమ జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే నిత్యం నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నాయి. దీంతో తామంతా సేఫ్ జోన్ లోకి వస్తామని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు ప్రస్తుతం రాష్ట్రమంతటా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొంటున్నారు. మహిళా మంత్రులు సైతం ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఈ శాఖ, ఆ శాఖ అన్న తేడా లేకుండా.. అన్ని శాఖల మంత్రులు ప్రజల్లోకి వస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేన నుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ఉన్నారు. మిగతా 19 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. అయితే ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి ఓ ఇద్దరూ.. ఉభయగోదావరి జిల్లాల నుంచి మరో ఇద్దరూ.. కోస్తాంధ్ర పరిధిలో మరో ఇద్దరు.. రాయలసీమ నుంచి ఇద్దరు మంత్రులు సర్వేల్లో వెనుకబడ్డారని.. వీరందరిపై వేటు వేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్లు సైతం ఎవరికి వారుగా మంత్రి పదవులు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇదంతా మంత్రుల్లో కలవరం పెంచేలా ఉంది. అందుకే సీఎం ఆదేశించినట్లు ప్రజల మధ్యకు వెళ్లేందుకు సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని వాడుకుంటున్నారు. ప్రస్తుతం సీనియర్ మంత్రులుసైతం చురుగ్గానే పాల్గొంటున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో పాటు మరో ముగ్గురు మంత్రులు సింగపూర్ పర్యటనలో ఉన్నారు. దీంతో మిగిలిన 16 మంది మంత్రులు జిల్లాల పర్యటనలో బిజీగా ఉన్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రచారం ఒకవైపు.. సీనియర్ల ప్రయత్నాలు ఇంకోవైపు వారిలో కలవరానికి గురిచేస్తున్నాయి. అందుకే రెడ్, ఆరెంజ్ జోన్ నుంచి గ్రీన్ జోన్లోకి వచ్చేందుకు మంత్రులు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. కనీసం ఆరెంజ్ జోన్లోకి వచ్చినా.. తాము సేఫ్ జోన్ లోకి వస్తామని భావిస్తున్నారు. చూడాలి వారి ప్రయత్నాలు ఎంత వరకు వర్క్ అవుతాయో..?

## జగన్ లో మార్పు ఏంటో

**విజయవాడ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్‌లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమని.. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని.. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని.. అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు –గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు – పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరఫున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలనే కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని.. పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు.. బీసీ మహిళ, జడ్పీ చైర్ పర్సన్ హారికపై నేరుగా దాడులు చేశారన్నారు. వైసీపీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపరెడ్డిపై హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. మాజీ ఓఎం పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లలేకపోతున్నారు – ఏకంగా సీఐ గన్ చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు– కొంతమంది పోలీస్ అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.